


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం





ఆదిలాబాద్
మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్
బుధవారం 24-12-2025 | పేజీలు: 16


# ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

- ఆధ్యాత్మికతకు ఆదర్శం రాయి గూడ ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలి
- శ్రీ శ్రీ హరి భక్త కొడప వినాయక రావు మహారాజ్
- ఆధ్యాత్మికత కు ఆకర్షితుల వు తున్న ఆదివాసి గిరిజనులు
- రాయి గూడ సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్ రావు

3 లో



## అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలి

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
- గామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలి
- డయల్ హండ్రెడ్, షిటీం, పోలీస్ అక్క, సైబర్ క్రైమ్ లపై ప్రజ లకు అవగాహన కల్పించాలి
- గుడుంబా, గంజాయి, అసాం ఘిక కార్యకలాపాలు జరగకుం డా పర్యవేక్షించాలి
- విధులలో నిజాయితీ, క్రమ శి క్షణ తప్పనిసరి గాదిగూడ పోలీస్ స్టేషన్ పరి శీలన

6 లో



## కేజీబీవీ హాస్టళ్లలో ఎస్ఓల ఇష్టారాజ్యం

- భోజన లోపాలు, విద్యార్థులపై వేధింపుల ఆరోపణలు
- ఎస్ఓల బదిలీకి డివైఎఫ్ఐ%-%కెవిపిఎస్ డిమాండ్

13లో

# విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ తెలంగాణ ప్రాంత పిలుపుమేరకు.

**బంగ్లాదేశ్ లో హిందువులపై హత్యాకాండకు నిరసన గా**

**జీహాదీ లా దిష్టి బొమ్మ దహనం**



**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి)** బంగ్లాదేశ్ లో మైనార్టీలు గా ఉన్న హిందువుల రక్షణ కోసం ప్రత్యేక చట్టాలు ఏర్పాటు చేయాలని కేంద్రం చొరవ తీసుకొని జిహాదీ గుండాల నుంచి హిందువులను కాపాడాలని నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలో జిహాదీ ఇలా దిష్టిబొమ్మను మంగళవారం స్థానిక జగన్నాథ్ చౌక్ లో దహనం చేశారు ఇటీవల దీపు చంద్ర కిరాతక హత్యలు ఖండిస్తున్నట్లు తెలిపారు కార్యక్రమంలో తగలపెల్లి రాజశేఖర్,జోగు లోకేష్,బీజేపీ పట్టణ అధ్యక్షులు కీర్తి మనోజ్ కుమార్,సాయి ప్రణీత్, సురేందర్, తరుణ్,ఉపేందర్, మహేందర్,తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గురుకుల ప్రవేశ పరీక్ష 2026

**దరఖాస్తు చివరి తేదీ జనవరి 21లోపు.**

**ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి,22**

**ప్రిన్సిపాల్ సి హెచ్.శకుంతల**



**ఖానాపూర్ రూరల్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ గురుకుల ఉమ్మడి ప్రవేశ పరీక్ష -2026 ద్వారా 2026 - 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి నుండి 9వ తరగతి వరకు గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించనున్నట్లు నచ్చన ఎల్లాపూర్ గురుకుల ప్రిన్సిపాల్ శకుంతల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రవేశ పరీక్ష ద్వారా తెలంగాణ సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, బీసీ వెల్ఫేర్, మైనారిటీ రెసిడెన్షియల్ సంస్థల ఆధ్వర్యంలోని గురుకుల పాఠశాలల్లో ప్రవేశాలు కల్పించబడతాయనిఅన్నారు, ప్రవేశ పరీక్ష వచ్చే సంవత్సరం ఫిబ్రవరి, 22న (ఆదివారం), ఉదయం 11.00 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు నిర్వహిస్తారని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు 21 జనవరి 26లోపు చేసుకోవాలని సూచించారు. ఈ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు ఉచిత విద్య, వసతి, భోజనం, పుస్తకాలు, యూనిఫార్ములు, క్రీడా సామగ్రితో పాటు ఐఐటీ, నీట్, సీయూ ఈటీ వంటి జాతీయ స్థాయి పరీక్షలకు ప్రత్యేక శిక్షణ అందించబడుతుందని తెలిపారు. దరఖాస్తులు పూర్తిగా ఆన్లైన్ విధానంలో స్వీకరించబడతాయని, అర్హత కలిగిన విద్యార్థుల తల్లిదండ్రులు అధికారిక వెబ్సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశాలు మెరిట్, రిజర్వేషన్ నిబంధనల ప్రకారం ఇవ్వబడతాయని తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ శకుంతల కోరారు.

# బాసర సర్పంచ్ కు ఘన సన్మానం

**బాసర సర్పంచ్ కు బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు....**

**బాసరలో బాల్య మిత్రుల ఆదర్శం... ఒకరు సర్పంచ్.. మరొకరు వార్డు మెంబర్...**

**బాసర డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** నిర్మల్ జిల్లా బాసర మండల అందరూ అనుకున్నారు కలిసికట్టుగా బాల్య మిత్రులనుగె లిపించుకుందామని పంతం పట్టారు.అనుకున్నది సాధించారు.1995 సంవత్సరంలో బాసరలోని ప్రభుత్వ పాఠశాలో చదివిన పూర్వ విద్యార్థులు ఎన్నికలలో బరిలో నిలిచిన బాసర గ్రామపంచాయతీ సర్పంచ్ తీగల వెంకటేష్ గౌడ్,9వ వార్డు మెంబరు సాగర గంగాధర్ ను గెలిపించుకొని ఒకరినొకరు స్వీట్లు పంచుకున్నారు. మంగళవారం ఒకే చోట చదువుకొని విద్యారంగంలో ప్రభుత్వ ఉద్యోగంలో రాజకీయంలో వ్యాపార రంగాల్లో స్థిరపడ్డారు అందర్నీ ఒకే చోట చేర్చి గెలుపొందిన వారిని శాలువాతో సన్మానించి వారికి అభినందనలు తెలిపారు.ప్రజా సమస్యలపై దృష్టి సారించారు. మేమున్నాము అండగా అంటూ అందరూ కలిసి గ్రామ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు









## జిల్లా కలెక్టర్ ను కలిసిన నూతన డిఎఫ్ వో

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి ):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ను కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లాకు నూతనంగా బదిలీ పై వచ్చిన జిల్లా అటవీ శాఖ అధికారి సుశాంత్ సుఖదేవ్ బొబడే కలెక్టర్ కు పూల మొక్క అందించి మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాకు వచ్చిన డిఎఫ్ వో కు శుభాకాంక్షలు తెలియజేశారు.క్రమశిక్షణతో తన ఉద్యోగ విధులు నిర్వహించాలని సూచించారు.అనంతరం ఇరువురు సమావేశమై జిల్లా అటవీ శాఖకు సంభందించిన పలు అంశాలను చర్చించారు

## బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులు దారుణం



**బోథ్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** బంగ్లాదేశ్ లో హిందువుల పైన జరుగుతున్న దాడులను నిరసిస్తూ బోథ్ మండల కేంద్రంలో మంగళవారం విశ్వ హిందూ పరిషత్,భజరంగ్ దళ్ ల ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ ఉన్మాద దిష్టిబొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందువుల పై ఆయా దేశాల్లో జరుగుతున్న పాశవిక దాడులను ప్రజలు నాయకులు పార్టీలకు అతీతంగా ముక్త కంఠంతో ఖండించాలని కోరారు. ప్రపంచంలో ఎక్కడో ఏమూలన జరిగిన చిన్న చిన్న సంఘటనలకు కూడా స్పందించే మన దేశంలోని కొందరు నాయకులు మేధావులు ప్రముఖులు ఈ విషయంపై కనీసం స్పందించక పోవడం శోచనీయం అని ,హిందువుల ప్రాణాలు అంటే వాళ్ళకు విలువ లేదా? లేక హిందువులకు మానవ హక్కులు వర్తించవా? అని ప్రశ్నించారు.

## రైతు దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి సన్మానం

**ఖానాపూర్ డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి ):** రైతు దినోత్సవం సందర్భంగా ఖానాపూర్ పట్టణంలో గల ఇషాన్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి ప్రిన్సిపాల్ వెంకటేష్ పంట పొలాలను సందర్శించి పలువురు రైతులను సన్మానించారు వ్యవసాయం అనే పదంలోనే సాయం ఉందనీ, అగ్రికల్చర్ అనే మాటలోనే కల్చర్ ఉందని, ప్రపంచానికి కల్చర్ని, సాయం చేసే గుణాన్ని నేర్పిన ఒకే ఒక్క స్ఫూర్తి రైతుదని ఇషాన్ స్కూల్ ప్రిన్సిపల్ వెంకటేష్ అన్నారు.



# ఖానాపూర్ లో ఘనంగా క్రైస్తవ ఐక్యవేదిక క్రిస్మస్ వేడుకలు

**ప్రభుత్వపరంగా ఆదుకుంటాం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దొనికేని దయానంద్**



**ఖానాపూర్ డిసెంబర్ 23( ప్రజా జ్యోతి ):** క్రిస్మస్ పర్వదినమును పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిన క్రైస్తవ ఐక్యవేదిక క్రిస్మస్ వేడుకలను నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో సోమవారం రాత్రి ఘనంగా జరుపుకున్నారు. ఈ సమావేశంలో ఖానాపూర్, కడం, పెంబి, దస్తురాబాద్, మండలాల నుంచి వందలాదిగా క్రైస్తవ విశ్వాసులు తరలివచ్చారు. కడెం ఖానాపూర్ పాస్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం కనుల విందుగా సాగింది. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల అధ్యక్షులు ,తాసిల్దార్లు దొనికేని దయానంద్, సుజాత రెడ్డి లు క్రైస్తవులను ఉద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో క్రైస్తవులను కడుపులో పెట్టుకొని దాచుకుంటామని ఎవరు భయపడవద్దని స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారని తెలిపారు .కాగా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడమా బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు త్వరలోనే క్రైస్తవులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సమాధుల స్థలాలు సేకరణకు కార్యాచరణ సిద్ధం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో ప్రసంగికులు జ్ఞాన ప్రకాష్ ,ప్రముఖ జర్నలిస్ట్ ఏసుదాస్ రెడ్డిమల్ల, చిత్ర మిషన్ ఐ కేర్ అండ్ ఆప్టికల్స్ ఫౌండర్ చైర్మన్ నేత్ర వైద్య సహాయకురాలు చిత్రలత రెడ్డి మల్ల లు నిరుపేద క్రైస్తవులకు చీరలు, బట్టలు అందించగా, పాస్టర్స్ కి ఇస్త్రీ పెట్టెలు కానుకలుగా ఇచ్చి సత్కరించారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ తోట సత్యం, తాసిల్దార్ సుజాత రెడ్డి, కడం ఖానాపూర్ పాస్టర్ అసోసియేషన్ అధ్యక్షులు కార్యదర్శులు పాస్టర్ ప్రశాంత్, రాజబాబు, ఏసుదాస్, నతానియల్, రవి, అహరోను, సంసోను, జాషువా నర్సింగ్ రావు, భాగ్యశేఖర్, ఖానాపూర్ కడం పెంబి దస్తురాబాద్ మండలాల పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



# అరుదైన అసాధారణ సంఘటన

**-కదల లేని సాక్షి వద్దకు కదిలి వచ్చిన న్యాయమూర్తి**

**బోథ్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** బోథ్ మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ కోర్ట్ లో మంగళవారం సాక్ష్యం చెప్పడానికి వచ్చిన సాక్షి నడవలేని స్థితిలో కోర్టు ఆవరణ బయటే ఉండి పోయిన పరిస్థితి. అటువంటి సమయంలో న్యాయమూర్తి కుంభ సందీప్ ఛాంబర్ ను వదిలి స్వయంగా సాక్ష్యం చెప్పడానికి వచ్చిన వ్యక్తి పవర్ పాండు నడవలేని స్థితిని చూసి వాంగ్మూలమును రికార్డ్ చేయడం ఇటువంటి సంఘటనలు కోర్టులో అరుదుగా జరుగుతుంటాయని న్యాయవాదులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జడ్జి కుంభ సందీప్ మాట్లాడుతు న్యాయ వ్యవస్థలో సామాన్య ప్రజల చెంతకు న్యాయం అందించే ప్రక్రియ కోర్టులలో ఎప్పుడో ప్రారంభం అయిందని తెలిపారు. ఈకార్యక్రమంలో పిపి శ్రీధర్ న్యాయవాది దమ్మాపాల్ పిసి సోయం అంబాజీ పాల్గొన్నారు

# ఆధ్యాత్మికత తోనే ప్రశాంతత



**సిరికొండ, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి)** ఈ కంప్యూటర్ యుగంలో మా నవుడు తీరిక లేకుండా బిజీ గా లాన్ని గడుపుతూ ప్రశాంతత ను కోల్పోతున్నారని, ప్రశాంత త లేకుండా గడుపుతున్నారని, అటువంటి తరుణంలో ఆధ్యా త్మి కతతో ప్రశాంతత లభిస్తుం దని, ఎక్కడ ఆధ్యాత్మికత ఉం టుందో అక్కడ ప్రశాంతత త ప్పకుండా ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక బావాలను అలవరుచుకొని, కొద్దిగా సమ యం కేటాయిస్తే అక్కడ పూర్తి గా ప్రశాంత వాతావరణం నెల కొంటుందని, ప్రతి ఒక్కరూ ఆ ధ్యాత్మికతను అల వరచు కో వాలని శ్రీ శ్రీ శ్రీ కొడప హరిభక్త వినాయక రావు మహారాజ్ ఉ ద్బోధించారు. మంగళవారం సి రికొండ మండలం లోని రాయి గూడ గ్రామంలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ తిరుమల, తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్మించిన శ్రీ వెంక టేశ్వర ఆలయ వార్షికో త్సవం సందర్భంగా జరిగిన గో విందుడి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. గత 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రత్యేక మహా పూజా కార్యక్ర మం నిర్వహించారు. ఆదివాసి గిరిజనులు నివసించే ఈ గ్రా మంలో శ్రీ వెంకటేశ్వర ఆల యం నిర్మించడం వల్ల ఆధ్యా త్మికత వెల్లి విరుస్తోంది. పెద్ద ఎత్తున ఆదివాసి మహిళలు మంగళహారతులతో ఆలయం వద్దకు చేరుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వ హించారు. ఆదివాసి గిరిజన సాంప్రదాయాలతో శ్రీ వెంకటే శ్వర స్వామి కళ్యాణ మహో త్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో ఆదివాసీలు ఘనంగా జరుపు కున్నారు. గ్రామస్తులంతా ఏక తాటిపైకి వచ్చి ఈ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవా న్ని కన్నుల పండుగ జరుపుకు న్నారు. ఈ కార్యక్రమానికి మం డలంలోని మిగతా ఆదివాసి గి రిజన గ్రామాల నుండి పెద్ద ఎ త్తున ఆదివాసి గిరిజనులు తర లివచ్చారు. దీంతోపాటుగా ప లువురు మహారాజులు కూడా వచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక స ర్పంచ్ పెందూరు లక్ష్మణ్ రావు అధ్యక్షత వహించారు. పెందూ ర్ లక్ష్మణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు వక్తలు పాల్గొని మాట్లాడారు. శ్రీశ్రీశ్రీ కొడప వినాయక రావు మహారాజ్ మాట్లాడుతూ గ్రా మాలలో ప్రశాంత వాతావర ణం పూర్తిగా దెబ్బతింటుందని, దీనికి ప్రధాన కారణం యువత చెడు వ్యసనాలకు అలవాటు పడడం వల్ల ఆధ్యాత్మికతను పూర్తిగా విస్మరించడం వల్ల స మస్యలు ఉత్పన్నం అవుతు న్నాయని శాంతి సామరస్యం పూర్తిగా కనుమరుగవుతోందని పేర్కొన్నారు. ఈ కంప్యూటర్ యుగంలో ప్రతి మనిషి ఎంతో బిజీ జీవితాన్ని గడుపుతున్నా రని ఆధ్యాత్మికతకు ఏమాత్రం సమయం కేటాయించడం లేద ని అందుకే గ్రామాల్లో ప్రశాంత వాతావరణము కనుమరుగవు తోందని ఆవేదన వ్యక్తం చేశా రు. శాంతి సామరస్యం కాపాడ డం కోసం గ్రామాల ఐక్యత కో సం ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికత ను అలవర్చుకోవాలని సూచిం చారు. రాయిగూడ స్థానిక స ర్పంచ్ పెందూరు లక్ష్మణరావు మాట్లాడుతూ గ్రామస్తులంద రూ ఐక్యంగా ఉంటే సాధించ నిది లేనిదని జిల్లాలో ఎక్కడ లేని విధంగా ఒక ఆదివాసి గిరిజన గ్రామమైన రాయిగూ డలో ఆదివాసి గిరిజనులు అం త ఏకమై సొంత డబ్బుతో ఒక అద్భుతమైన శ్రీ వెంకటేశ్వర ఆ ల యాన్ని నిర్మించు కున్నారని, దానికి శ్రీ శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానం వారు కూడా అండ దండలు అందిస్తామన్నారని ఆ యన పేర్కొన్నారు. ప్రతి ఒక్క రూ భక్తి భావనతో మెలిగిన పుడే ప్రశాంత వాతావరణం తో పాటు శాంతియుతంగా ఏ కతాటిగా ఐక్యత గా జీవించ గలు గుతామని ఆయన పేర్కొ న్నారు.

## బోథ్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గ సమావేశం



**బోథ్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** బోథ్ వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సమావేశం చైర్మన్ బొడ్డు గంగారెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశం లో బోథ్ వ్యవసాయ మార్కెట్ లో చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల గురించి నిర్ణయాలు తీసుకున్నట్లుగా మార్కెట్ కమిటీ చైర్మన్ తెలిపారు. ఈ సమావేశం లో పాలకవర్గ సభ్యులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఉప సర్పంచ్ లను సన్మానించిన జాదవ్ పవన్

**బోథ్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** సోనాల మండలంలోని సాకేర గ్రామములో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్ జాదవ్ మోతి సింగ్,ఉపసర్పంచ్ రాథోడ్ భీమ్ రావ్ సాకేర యువ నాయకుడు జాదవ్ పవన్,గ్రామ నాయక్ ,గ్రామ పెద్దలు తదితరులు ఘనంగా సన్మానించారు. యువ నాయకుడు పవన్ మాట్లాడుతు గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం అవ్వాలి అని,ఎన్నో రోజుల నుండి గ్రామములో పట్టి పీడిస్తున్న సమస్యలను నూతన కార్యవర్గం పరిష్కరించాలి అని అన్నారు.



## కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని సందర్శించిన నీతి అయోగ్ అధికారి, డిఈవో



నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి): నిర్మల్ జిల్లాలోని యాస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని నాగాపూర్ ప్రాథమిక పాఠశాల మరియు పెంబి కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఈరోజు నీతి అయోగ్ ప్రత్యేక అధికారిని శిల్పారావు , జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ దర్శనం భోజన్నతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె కేజీబీవీ లోని చదువుతున్న బాలికలకు కల్పిస్తున్న సదుపాయాలు మరియు వారి యొక్క విద్యా ప్రగతిని స్వయంగా పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థులకు పలు ప్రశ్నలు వేసి, వారి సమాధానాల ద్వారా సమాచారం తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యాస్పిరేషనల్ బ్లాక్ అయిన పెంబి మండలంలోని పలువురు అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

## వానరాలు, శునకల బారి నుండి రక్షించాలని దిశ ఫౌండేషన్ సభ్యులు వినతిపత్రం అందజేత



సారంగాపూర్, డిసెంబర్ 23ప్రజా జ్యోతి : సారంగాపూర్ గ్రామం లో వానరాశులు శునకాల బెడద తీవ్రంగా ఉందని, వీటితో ప్రజలు గాయాల బారిన పడి ప్రాణస్థితికి గురవుతున్నారని, రాత్రి వేళలో ద్విచక్రవాహనాలు నడిపే చోదకులకను వెంబడించడమే కాకుండా చిన్న పిల్లలను కార్చిన సందర్భాలు ఉన్నాయని వీటి బెడద నుండి గ్రామ ప్రజలకు విముక్తి కలిగించాలని దిశా ఫౌండేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దిశా ఫౌండేషన్ ఉపాధ్యక్షులు దరువు భోజన్న, ప్రధాన కార్యదర్శి సామల భూమేష్, క్యాషియర్ దొడ భోజన్న పోతన్న, సలహాదారులు సైదు రాజు, గుమ్ముల ప్రవీణ్, పెద్దే వర్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ లో చేరిన దేవునిగూడ సర్పంచ్ రాజేష్

జన్నారం,డిసెంబర్23(ప్రజాజ్యోతి): ఈ నెల 11న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో మండలంలోని దేవునిగూడ గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థి రాంటెంకి రాజేష్ మంగళవారం రోజున నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయనకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నమ్ముతూ ఇతర పార్టీలకు చెందిన సర్పంచులు,నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జన్నారం మండల అధ్యక్షులు ముజాఫర్ అలీ ఖాన్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుర్రం మోహన్ రెడ్డి , సింగిరెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల వైస్ ప్రెసిడెంట్ గొర్రె మహేష్ యాదవ్, కార్యకర్తలు గూడా అశోక్, వడ్నాల మల్లేష్, మర్రిపల్లి తిరుపతి, గవ్వల మురళి తదితరులు పాల్గొన్నారు

## గ్రామ అభివృద్ధికి సమన్వయంతో పని చేస్తాం

గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు



లక్ష్మణ చాంద, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) : లక్ష్మణ చాంద మండల కేంద్రంలో ఇటీవల నూతనంగా ఎన్నికైన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించి బాధ్యతలు చేపట్టారు. గత రెండు సంవత్సరాలుగా ఇన్చార్జీలుగా ఉన్న అధికారులు నూతన పాలక మండలికి బాధ్యతలను అప్పగించారు. మేజర్ గ్రామపంచాయతీ గల లక్ష్మణ చాంద మండల కేంద్రంలో సర్పంచ్ గా ఓస కవిత రాజు, ఉప సర్పంచ్ గా లక్కల వర్ష రవి, వారితోపాటు వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారాన్ని నిర్వహించి నూతన బాధ్యతలు చేపట్టారు.గ్రామ సర్పంచ్ ఓస కవిత రాజు మాట్లాడుతు నూతనంగా ఎన్నికైన పాలకవర్గం గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని గ్రామ అభివృద్ధికై పార్టీలకతీతంగా సమిష్టిగా పనిచేయాలని పాలక మండలికి దిశా నిర్దేశం చేశారు.ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సహకారంతో పాటు మండల బిజెపి నాయకుల సహకారంతో అటు అధికార పార్టీ సహకారంతో గ్రామంలో నెల కొని ఉన్న సమస్యలను పరిష్కరించి పంచాయతీ నిధులతో పాటు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ఎటు వంటి కులమత బేధాలు లేకుండా అర్హులకు అందించేలా కృషి చేసి వారికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానన్నారు. నన్ను సర్పంచ్ గా భారీ మెజారిటీతో విశ్వాసంగా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. నా ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉండి నిరంతరం వారికి సేవలను అందిస్తానన్నారు. ప్రమాణ స్వీకారానికి పిలవగానే వచ్చిన మండల నాయకులకు, అధికారులకు, గ్రామస్తులకు, స్నేహితులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అక్రమ రవాణాలను పూర్తిగా అరికట్టాలి



ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి) మహారాష్ట్ర సరిహద్దు నుండి అక్రమ రవాణా జరగకుండా పూర్తిగా అడ్డుకట్ట వేయగలరని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలిపారు. వార్షిక తని ఖీలలో భాగంగా మంగళవారం గాదిగూడ పోలీస్ స్టేషన్ ను జి ల్లా ఎస్పీ పరిశీలించారు. మొద టగా సిబ్బందిచే ఏర్పాటు చేసి న గౌరవ వందనాన్ని స్వీకరిం చి, పోలీస్ స్టేషన్ ఆవరణలో ఒక మొక్కను నాటారు. సిబ్బం దిచే పరేడ్ నిర్వహించి పరేడ్ యొక్క ప్రాముఖ్యతను తెలి యజేశారు. పోలీసు ప్రతి ఒక్క రూ సక్రమమైన యూనిఫామ్ ధరించాలని, విధులలో నీతి నిజాయితీ, క్రమశిక్షణ తప్పని సరిగా పాటించాలని తెలిపా రు. గ్రామాలను సందర్శిస్తూ వి పిఓ విధానాన్ని కచ్చితంగా అ మలు చేయాలని తెలిపారు. మహారాష్ట్ర సరిహద్దు గుండా రాయితీ బియ్యం, గుడుంబా, గంజాయి తరలకుండా చర్య లు చేపట్టాలని, మండల పరిధి లో మాదకద్రవ్యాల నిర్మూలన కు వాటి వల్ల కలుగు అనార్థాల పై ప్రజలకు సవివరంగా తెలి యజేసి చైతన్య పరచాలని తె లిపారు. స్టేషన్ రికార్డులను ప రిశీలించి ఎప్పటికప్పుడు నవీ కరిస్తూ ఎలాంటి పెండెన్సీ లే కుండా ఉండాలని, సిబ్బంది విధుల పై పర్యవేక్షణ చేయాల ని తెలిపారు. గ్రామాలను సంద ర్శిస్తూ డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపె న్ డ్రింకింగ్ జరగకుండా పర్య వేక్షించాలని, ప్రజలకు రోడ్డు భ ద్రత నియమాలపై అవగాహన కల్పించి ప్రమాదాల నివారణ కు కృషి చేయాలన్నారు. పోలీ స్ స్టేషన్ లో ని రిసెప్షన్ ను పరిశీలించి బాధితుల సమస్య ల పట్ల బాధ్యతయుతంగా వ్య వహరించి పరిష్కారానికి కృషి చేయాలి అన్నారు. స్టేషన్లో పెం డ్డింగ్లో ఉన్న రికార్డులు త్వరి తగతిన పూర్తి చేసి ఛార్జ్ షీటు దాఖలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, పోలీస్ స్టేషన్ ఎస్ఐ పి ప్రణయ్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో రబీ పంటలకు కడెం ప్రాజెక్టు నీరు

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



కడెం,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి): రైతులు రెండో పంటసాగుకు సిద్ధమైన వేల రబీ పంటలకు కడెం ప్రాజెక్టు నుండి సాగు నీ రు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖానాపూర్ ఎమ్మె ల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపా రు.కడెం మండల కేంద్రమైన కడెం రైతు వేదికలో మంగళ వారం కడెం ప్రాజెక్ట్, సదర్మాట్ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ భూములకు రబీ పంటలకు సాగునీటి సరఫరా గురించి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కడెం ప్రాజె క్ట ఈఈ ప్రవీణ్ కుమార్, ఆ ధ్వర్యంలో కడెం ప్రాజెక్టు, సద ర్మాట్ ఆయకట్టు రైతులుతో, అధికారుల తో సమావేశం ని ర్వహించారు.ఈ సమావేశంలో నీటి విడుదలపై రైతులతో వా రి అభిప్రాయాలను తెలుసు కు న్నారు. ఈ సమావేశానికి ము ఖ్యఅతిథిగా వచ్చిన ఖానాపూ ర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మా ట్లాడుతూ త్వరలో రబీ సీజన్ కోసం సాధార్మాట్, కడెం ప్రాజె క్టు ఆయకట్టుకు సాగునీరు వి డుదల చేస్తామని, సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకో వాలని ఆయన కోరారు. రబి కోసం నీటి విడుదలపై అధికా రులతో నీటి విడుదల తేదిని ప్రకటిస్తామన్నారు. నిర్మల్ జి ల్లా మామడ మండలం పొనక ల్ వద్ద నిర్మించిన సదర్ మాట్ ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్త య్యాయని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే త సదర్మాట్ ప్రాజెక్ట్ ప్రారంభిం చడం జరుగుతుందని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ ఏఎంసి చైర్మన్ పడిగల భూషణ్, పాండవ పూ ర్ పి ఎసి ఎస్ చైర్మన్ రామడు గు శైలజ రమేష్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పి సతీ ష్ రెడ్డి, కడెం పెద్దూర్ సర్పంచ్ డికొండ విజయకుమార్,తో పాటు కడెం ఆయకట్టు పరిధిలోగల మండలాల రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# ఆదివాసీలు విద్యకు మొదటి ప్రాధాన్యతను కేటాయించాలి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ (ప్రజా జ్యోతి.):** ఆదివాసి గిరిజనులు విద్యకు మొదటి ప్రాధాన్యతను ఇవ్వా లని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ పిలుపునిచ్చారు. మంగళ వారం ఆయన జిల్లాలోని మా రు మూల ప్రాంతాలైన గాది గూడా మండలం, నార్నూర్ మండలం శివనార, చింత గూడ, గణపతి గూడా, ముక్తా పూర్ షెడ్వాయి గ్రామాలను సందర్శించారు.మారుమూల ఆదివాసి గ్రామాల ప్రజలకు 1000 దుప్పట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఇందులో ఎనిమిది గ్రామాల ఆదివాసి గిరిజన ప్రజలు పాల్గొన్నారు.

ఆదివాసి సంప్రదాయాన్ని కొన సాగిస్తూ అభివృద్ధి దిశగా అ డుగులు వేయాలని జిల్లా ఎస్పీ వారికి సూచించారు. ఆది వాసీల వైద్య సేవల నిమిత్తం త్వరలోనే మెడికల్ క్యాంప్ ల ఏర్పాటు చేస్తామని చెప్పారు. యువతకై త్వరలోనే జాబ్ మేళా, అగ్ని వీర్ కై శిక్షణ కా ర్యక్రమాలు చేపడుతామని అన్నారు .మారుమూల ఆది వాసి గిరిజన గ్రామ ప్రజలకు పోలీసులకు మధ్య సత్సం బంధాలు మెరుగుపరచాలని, చలి కాలం దృష్ట్యా మంగళవా రం గాదిగూడ మండలం, నా ర్నూరు మండలంలోని శివ నార, చింతగూడ, షెడ్వాయి, గణపతి గూడా, ముక్తాపూర్ గ్రామాల నందు 8 గ్రామ ప్రజ లకు వేరువేరుగా ఏర్పాటు చేసిన ఉచిత దుప్పట్లు పంపి ణీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పా ల్గొన్నారు. మొదటగా జిల్లా ఎస్పీ, ఉట్నూర్ అదనపు ఎస్పి



కాజల్ సింగ్ ఐపిఎస్ లకు గ్రామ ప్రజలు ఘనంగా స్వాగ తం పలికారు. అధికారులను గ్రామస్తులు శాలువాతో సత్క రించారు. తదుపరి 6 గ్రామా లలో ఏర్పాటు చేసిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాంప్రదా యాన్ని కాపాడుకుంటూ ఆది వాసి ప్రజలు చదువుపై ప్రాధా న్యత ఇవ్వాలని, ఉన్నత ల క్ష్యాలను ఏర్పరచుకొని ప్రభు త్వ, ప్రైవేటు ఉద్యోగాలను సా ధించి ఉన్నత స్థాయికి ఎదగా లని ఆకాంక్షించారు. యువతకై ప్రత్యేకంగా జాబ్ మేళాను త్వ రలోనే నిర్వహించడం జరుగు తుందని, అగ్ని వీర్ కై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు ఎలాంటి వైద్య సేవ లకైనా ప్రభుత్వ ప్రైవేటు ఆసు పత్రులను సంప్రదించాలి అ న్నారు.

# మా సమస్యలు మా గోసలు పట్టవా

**ఇళ్ల స్థలాల కోసం జర్నలిస్ట్ ల రిలే నిరాహార దీక్ష**

**కలం వదిలి స్థలం కోసం పోరాటం**

**ఆపన్న హస్తన్ని అధించాల్సిన ప్రభుత్వం ఆశ చూపి వదిలేస్తే ఎలా**

**ఇళ్ల స్థలాలు కేటాయించే వరకు ఈ దీక్ష ఆగదు**

**స్పష్టం చేసిన నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రసం. శ్రీధర్**

**నిర్మల్, డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు పాత్రికేయులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ నిర్మల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు ప్రారంబి%శి%చారు. జిల్లా కేంద్రంలోని ఆర్ డివో కార్యాలయం ఎదుట ఈ దీక్ష శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రిలే నిరాహార దీక్షల్లో పెద్ద ఎత్తున పాత్రికేయులు పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా నిర్మల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాట్లాడుతూ**

ఏళ్ళ తరబడి పనిచేస్తున్న పత్రికేయులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయించక పోవడం చేతనే ఈ ఆందోళన ప్రారంభించడం జరిగింది. నిత్యం ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తూ వాటిని పరిష్కారించేతవరకు వెంటాడుతూ ప్రజా శ్రేయస్సు కొరకు అనుక్షణం పాటు పడుతున్నాం కానీ దీపం కిందనే చీకటి ఉన్నట్టుగా మా



పాత్రికేయుల సమస్యలు రోజు రోజుకు పేరుక పోతున్నాయి.ప్రభుత్వాలకి, అధికారులకి, పాలకులకు ఎన్ని సార్లు వినతి పత్రం ఇచ్చినప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదు. దయచేసి ఇప్పటికైనా ప్రభుత్వాలు కదలిరావాలని అధికారులు స్పందించాలని వెంటనే మాకు న్యాయబద్ధంగా అందాల్సిన జర్నలిస్ట్ లందరికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఈ రిలే నిరాహార దీక్ష వేదిక నుండి కోరుతున్నాము. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ రిలే నిరాహార దీక్షకు వామ పక్ష సంఘాలు, భజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, ఎస్ టీ యు సంఘం వారు సంఘీభావం తెలిపారు.

# పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారు

**మంచిర్యాల, 23.డిసెంబర్, (ప్రజాజ్యోతి):** పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీజేపీ వైపు మొగ్గు చూపారని, త్వరలో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ ప్రభుత్వమేనని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి ధీమా వ్యక్తం చేశారు . ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాలలో బీజేపీ పార్టీ తరపున పోటీ చేసి ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులను మంగళవారం మంచిర్యాల బీజేపీ జిల్లా కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ లు సన్మానించి అభినందనలు తెలిపారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ నిధులు ద్వారానే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. అదే గ్రామాల్లో బీజేపీ పార్టీ సర్పంచ్ లను, వార్డు సభ్యులను గెలిపించారన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు. త్వరలో జరిగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాల్లో గెలుస్తుందని ధీమా వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం అశోక్ ,గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు,ఎనగందుల కృష్ణ మూర్తి కోడి రమేష్ ,రాచర్ల సంతోష్ ,అక్కల రమేష్ ,జోగుల శ్రీదేవి ,వైద్య శ్రీధర్, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# యూరియా కోసం రోడ్డెక్కిన రై తన్న

**కడెం,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** తమకు యూరియా కావాలని రైతులు రోడ్డు ఎక్కారు. జాతీ య రైతు దినోత్సవం రోజు రైత న్న కన్నెర్ర చేసి యూరియా కో సం రోడ్డుపై ధర్నాకు దిగారు. గత మూడు రోజులుగా యూ రియా కోసం గ్రోమోర్ చుట్టూ, పి ఎ సిఎస్ చుట్టూ తిరిగినా యూరియా దొరకడం లేదని, పంటలకు అవసరం ఉన్నప్పు డు యూరియా లేకపోతే పం టలు నష్టపోయే అవకాశం ఉం దని రైతులు ఆగ్రహ వ్యక్తం చే సారు. నిర్మల్ జిల్లా కడెం మం డల కేంద్రం లోని గ్రోమోర్ ముం దర ఉన్న నిర్మల్ - మంచిర్యాల ప్రధాన రహదారిపై కడెం మం డల రైతులు బైఠాయించి ధ ర్నా, రాస్తారోకో చేపట్టారు. యూరియా కోసం గత 3 రోజు లుగా కడెం మండల రైతులు ఎంత తిరిగినా యూరియా దొ రకడం లేదని, వారికి కావాల్సి న జగిత్యాల జిల్లా రాయికల్ మండల రైతులకు యూరియా ఇస్తున్నారని రైతులు ఆందోళ న వ్యక్తం చేశారు. అలాగే ఒక్కో బస్తకు 50 రూపాయల చొప్పు న అదనంగా వసూలు చేస్తు న్నారని, బస్తకు ఒక జింక్ రైతు లకు అంట గడుతున్నారని రై తులు ఆరోపించారు. లోకల్ రై తులకు యూరియా దొరకడం లేదు కానీ, ఇతర జిల్లా రైతుల కు యూరియా ఎట్లా దొరుకు తుందని రైతులు ప్రశ్నించారు. వెంటనే యూరియా మండల రైతులకు సరిపడా అందు బా టులో ఉంచాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన గ్రోమోర్ సిబ్బం దిపై చర్యలు తీసుకోవాలని రై తులు డిమాండ్ చేశారు. విష యం తెలుసుకున్న ఏడిఏ సు జాత, ఎస్సై సాయి కిరణ్ ఘటన స్థలానికి చేరుకొని రై తులతో మాట్లాడి యూరియా సమస్యను పరిష్కరి స్తామని హామీ ఇచ్చి, సమీప గ్రో మోర్ కేంద్రానికి రైతులతో కలిసి వెళ్లి గ్రో మోర్ రికార్డులను పరిశీలిం చారు. కడెం మండల రైతులకు యూరియా అందుబాటులో ఉంచుతామని సర్వర్ సమ స్యతో యూరియా ఇవ్వడంలో కొంత జాప్యం జరిగిందన్నారు. రైతులకు యూరియా మండలంలో ఉంచుతామ న్నారు.

# త్వరలో రబీ పంటలకు కడెం ప్రాజెక్టు నీరు

**ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**

**కడెం,డిసెంబర్ 23(ప్రజా జ్యోతి):** రైతులు రెండో పంటసాగుకు సిద్ధమైన వేల రబీ పంటలకు కడెం ప్రాజెక్టు నుండి సాగు నీ రు అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఖానాపూర్ ఎమ్మె ల్యే వేడ్మ బొజ్జు పటేల్ తెలిపా రు.కడెం మండల కేంద్రమైన కడెం రైతు వేదికలో మంగళ వారం కడెం ప్రాజెక్ట్, సదర్మాట్ ప్రాజెక్ట్ ఆయకట్టు కింద ఉన్న వ్యవసాయ భూములకు రబీ పంటలకు సాగునీటి సరఫరా గురించి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కడెం ప్రాజె క్టు ఈఈ ప్రవీణ్ కుమార్, ఆ ధ్వర్యంలో కడెం ప్రాజెక్టు, సద ర్మాట్ ఆయకట్టు రైతులుతో, అధికారుల తో సమావేశం ని ర్వహించారు.ఈ సమావేశంలో నీటి విడుదలపై రైతులతో వా రి అభిప్రాయాలను తెలుసు కు న్నారు. ఈ సమావేశానికి ము ఖ్యఅతిథిగా వచ్చిన ఖానాపూ ర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మా ట్లాడుతూ త్వరలో రబీ సీజన్ కోసం సాధార్మాట్, కడెం ప్రాజె క్టు ఆయకట్టుకు సాగునీరు వి డుదల చేస్తామని, సాగునీటిని రైతులు పొదుపుగా వాడుకో వాలని ఆయన కోరారు. నిర్మల్ జి ల్లా మామడ మండలం పొనక ల్ వద్ద నిర్మించిన సదర్ మాట్ ప్రాజెక్ట్ నిర్మాణం పనులు పూర్త య్యాయని, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే త సదర్మాట్ ప్రాజెక్ట్ ప్రారంభిం చడం జరుగుతుందని ఎమ్మె ల్యే తెలిపారు. ఈ కార్యక్రమం లో ఖానాపూర్ ఏఎంసి చైర్మన్ పడిగల భూషణ్, పాండవ పూ ర్ పి ఎసి ఎస్ చైర్మన్ రాముడు గు శైలజ రమేష్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పి సతీ ష్ రెడ్డి, కడెం పెద్దూర్ సర్పంచ్ డి కొండ విజయకుమార్,తో పాటు కడెం ఆయకట్టు పరిధి లో గల మండలాల రెవెన్యూ నీటిపారుదల శాఖ అధికారులు ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.

# చదువు వల్ల ప్రతి ఒక్కరికి మార్పు సాధ్యం

**జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**ఆదివాసీల అభ్యున్నతికి పూర్తి సహకారం**

**నార్నూర్ మండలం ఖైర్ దా ట్వా గ్రామంలో ఆదివాసులతో సమావేశం**

**ఆదివాసులతో కలిసి మమేక మై భోజనం**

**అన్ని రకాలుగా కష్టపడి ఎద గాలని సూచన**

**త్వరలోనే ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తానని హామీ**

**యువతకు జాబ్ మేళా, ఉచి తంగా అగ్ని వీర్ కు శిక్షణ కా ర్యక్రమం**

**పాల్గొన్న జిల్లా మేడి, ఆదివాసి నాయకులు, సర్పంచులు**





**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి) :** ఆదివాసీలు అన్ని రకాలుగా అభివృద్ధి చెందాలని దానికి పోలీసు సహాయం పూర్తిగా అందజేస్తానని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ తెలిపారు. ఈరోజు నార్నూర్ మండలంలోని ఆదివాసీలతో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆదివాసీలకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆదివాసీలతో కలిసి సామూహిక భోజన కార్యక్రమంలో పాల్గొని ఆదివాసులతో మమేకమైనారు. ఆదివాసీలు స్థాన చలనం ద్వారా అభివృద్ధిని సాధిస్తారని, యువతకు అభివృద్ధి చెందిన పట్టణాలలో ఉద్యోగ అవకాశాలను జాబ్ మేళా ద్వారా కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. అగ్ని వీర్ కు సంబంధించిన శిక్షణ కార్యక్రమం నార్నూర్ మండలంలో గాదిగూడ మండలంలో ప్రారంభించడం జరుగుత ఘుందన్నారు. తల్లిదండ్రులు పిల్లల చదువు పట్ల దృష్టి సారించాలని వారి గురువులతో ఉపాధ్యాయులతో వారి చదువు ఎలా కొనసాగుతుందని వివరాలను అడిగి తెలుసుకోవాలన్నారు. చదువు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఆదివాసీలకు ఎలాంటి విషయంలోనైనా అనుమానాలు సందేహాలు ఉంటే వాటిని నివృత్తి చేయడానికి పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓ లను, అధికారులను సంప్రదించవచ్చు అని తెలిపారు. ఆదివాసులు బాలబాలికలను సమానంగా చూస్తూ వారికి సమాన విద్యను కల్పించాలని తెలిపారు. త్వరలోనే గ్రామాలలో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి వైద్య సేవలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని నాటు వైద్యాన్ని నమ్మకుండా ప్రభుత్వ ప్రైవేటు వైద్యులను సంప్రదించాలని సూచించారు. ఆదివాసీల, గిరిజనుల, పోలీసుల రక్షణకై జిల్లా పోలీసు వ్యవస్థ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ అదనపు ఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, జిల్లా మేడి మెస్రం దుర్గు పటేల్, ఆదివాసి నాయకులు సర్పంచులు ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# ఆదివాసి గిరిజనులను బెదిరి స్తున్న వారిని అరెస్టు చేయాలి

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి):** కొమరం భీమ్ కాలనీ ఆది వా సీలను అవమాన పరుస్తూ కిం చపరుస్తూ కులం పేరుతో దూ షిస్తూ చంపి వేస్తామని రాత్రి సమయంలో కాలనీకి వచ్చి బెదిరిస్తున్న కళ్లెం భుమారె డ్డి ,తిప్ప నారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్ , మరో ప్రముఖ న్యాయవాది లపై 302, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి ఆదివాసీలను రక్షి స్తూ ప్రభుత్వ భూములను కా పాడాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున ,11,55, గంటలకు అదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందర ఆదివాసీల మహాధర్నా చే ప ట్టారు. రియల్ ఎస్టేట్ వ్యాపా రులైనా కళ్లెం భూమ రెడ్డి, తి ప్పనారాయణ, డేవిడ్, సురేష్ అగర్వాల్, మల్లేష్, మరో ప్ర ముఖ న్యాయవాదిలు కొమరం భీం కాలనీ చుట్టు పక్కల రాత్రి కార్లలోవచ్చి బహిర్భూమికి వెళుతున్న స్త్రీ పురుషులకు ఆపి గోండ లంజలరా లంజ కొడుకులరా మీ సంగతి చూస్తాం ఈ పక్కన భూమి మాది ఇది కూడా మాదే రేపో మాపో ఇక్కడి నుంచి వెళ్లి పోవాలి లేదంటే మీ సంగతి మీ నాయకుల సంగతి ఏదో ఒక రోజు చెప్పవలసి ఉంటుంది మర్యాదగా గుడిసెలు ఖాళీ చేసి వెళ్ళిపొండి అంటూ బెదిరిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ అవమానపరుస్తూ కించ పరుస్తూ వస్తున్నారని అన్నారు. వైద్య రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించా లని తెలంగాణ రాష్ట్ర ప్రభు త్వానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. జిల్లా అధ్యక్షులు,వెట్టి మనోజ్ జిల్లా ప్రధాన కార్యదర్శి,గోడం రేణుక ఆదివాసి మహిళా సం ఘం జిల్లా అధ్యక్షురాలు, ఉ యిక ఇందిర ఆదివాసి మహి ళా సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి, పేందుర్ సంతోష్ ఆ ది వాసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు,సలాం వరుణ్ ఆ దివాసి విద్యార్థి సంఘం



జి ల్లా ప్రధాన కార్యదర్శి,కనక గణేష్ ఆదివాసి విద్యార్థి సంఘం జిల్లా కార్యనిర్వాన అధ్యక్షుడు, మర్సకోలా అశోక్, తొంటి బిరుదు గోండ్. సంఘం రాష్ట్ర కార్యదర్శి ,అత్రం గణపతి డివిజన్ అధ్యక్షులు అది లాబాద్,కుంర జ్ఞానేశ్వర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఆదిలాబాద్,మర్సకోలా భరత్ డివిజన్ ఉపాధ్యక్షులు అది లాబాద్,సోయం లలితా బాయి,ఆదివాసి మహిళా సంఘం,చహకటి అనుసుయ బాయి వేట్టి పర్బతాబాయి, దర్శనాల మల్లేష్ సిపి ఎం జిల్లా ప్రధాన కార్యదర్శి, సిర్గా దేవిందార్ సిపిఐ జిల్లా కార్యదర్శి,గద్దల సంకర్ అన్న బిఎస్పీ సీనియర్ నాయకులు మడావి గణేష్ పిడిఎస్ యు జిల్లా ప్రదాన కార్యదర్శి,వేడ్మ ముకుంద్ మండల అధ్యక్షులు మావల్ల,మేశ్రం కేశవ్ మండల అధ్యక్షులు ఆదిలాబాద్ రూరల్,పేందుర్ త్రిముర్తి మండల అధ్యక్షులు ఉట్నూర్ కాత్లీ పృథ్వీరాజ్ ఆదివాసీ వి ద్యార్థి సంఘం మండల అధ్య క్షులు ఇంద్రవెల్లి, అత్రం పర్సు రామ్, సార్మడి చింఘుగాట్, మడవి శ్యామ్ రావు సర్పంచ్ మలే బోరిగాం,కుమ్ర వసంత్

సర్పంచ్ చిట్యాల బోరి,కుంమ్ర జంగు, మాజీ ఎంపీటీసీ చింఘు ఘట్,కుమ్రా గోవింద్ గేడం గణేష్, ఆదివాసి ప్రజా ప్రతిని ధులు ఆదివాసి పటేళ్లు వివిధ సంఘాల నాయకులు విద్యార్థి యువజన సంఘాల నాయ కులు గ్రామ ప్రజలు తదితరు లు పాల్గొన్నారు.



# పోరాటాలతో ఉపాధి హామీ చట్టం కాపాడు కుందాం

**వామపక్షాల నాయకుల పిలుపు**

**ఆదిలాబాద్ బ్యూరో, డిసెంబర్ 23, (ప్రజా జ్యోతి) :** కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తు న్న గ్రామీణ ఉపాధి హామీ చ ట్టాన్ని ప్రజా పోరాటాలతోనే కా పాడు కోవాలని వామపక్షాల నాయకులు ప్రజలకు పిలుపు నిచ్చారు .సిపిఎం ,సిపిఐ ,సీపీఐ ఎం ఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ ముందర కొత్త పథకం బిల్లు ప్ర తులను ధగ్ధం చేశారు . ఈ సం దర్బం సిపిఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్ ,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి సిర్రా దేవేం దర్ , సిపిఐ ఎం ఎల్ మాస్ లై న్ జిల్లా నాయకులు జగన్ సింగ్ మాట్లాడుతూ 2005 సంరంలో వామపక్షాల 64 మం ది ఎంపీ ల బలంతో నాటియూ పీఏ ప్రభుత్వం మెడలు వంచి సాధించి పెట్టిన గ్రామీణ ఉపా ధి హామీ చట్టాన్ని నేటి ఆర్ ఎ స్ ఎస్ .భావజాలంతో పని చే స్తున్న బీజేపీ ప్రభుత్వం పేదల పేదలు ,సన్న ,చిన్న కారు రైతు ల పొట్ట కొట్టే విధంగా ఉపాధి చట్టంలో మార్పులు చేసిందని మండి పడ్డారు.పని గ్యారంటీ అనే దానికి బదులుగా గ్యారం టీ లేని స్థితికి తెచ్చిందన్నారు . గాంధీ పేరును ఆర్ ఎస్ ఎస్ ఆదేశాల మేరకే తొలగించింద ని ఆరోపించారు . జీ.రామ్.జీ. పేరు పెట్టి పేదల కడుపు కొడ తాము అంటే రామ్ జీ కూడా సహించడు అన్నసత్యాన్ని బీజేపీ గ్రహిస్తే మంచిదని హి తవు పలికారు . పాత చట్టం లో 90శాతం నిధులు కేంద్రం భరించాలని ఉంటే కొత్త పథ కంలో కేంద్రం 60 రాష్ట్ర 40 శాతం భరించాలి అని మా ర్పులు చేసిందన్నారు . అంతే కాకుండా వ్యవసాయ సీజన్ లో పనులు బంద్ పెట్టాలని చెప్పడం భూస్వామ్య ,ధనిక రైతులకు మేలు చేసే చర్య అన్నారు . ప్రతీ ఏట పథకానికి నిధులు కోత విధిస్తు వస్తున్న దని మండి పడ్డారు .ఇప్పటికి 800 కోట్ల రూపాయల వేతన బకాయిలు ఉన్నాయని అన్నా రు . పేదలు గౌరవంగా బ్రతక డం ఇష్టంలేని మానసిక మైం డ్ సెట్ ఆర్ .ఎస్ .ఎస్ .బీజేపీ ది అన్నారు .అందులో భాగమే చట్టాన్ని నీరుగార్చే ప్రయత్నం చేస్తుందన్నారు .పేదలు పోరా టం చేసి చట్టాన్ని కాపాడు కోవాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు బండి దత్తాత్రి ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్ , జిల్లా కమిటీ సభ్యులు ఆత్రం కిష్టన్న,ఆర్,మంజుల, మహిళా నాయకులురాధ ,పొచ్చక్క ,గంగాసాగర్, కే .ఆశన్న ,రాములు, సిపిఐ పట్టణ కార్యదర్శి చంద్ర మౌళి, వివిధ పార్టీ ల నాయకు లు పాల్గొన్నారు .



## సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బహిష్కరించిన గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి నాయకులు

నల్ల బ్యాడ్జీలతో నిరసన

**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించకుండా నామమాత్రంగా నిర్వహించడాన్ని వ్యతిరేకిస్తూ సింగరేణి వ్యాప్తంగా సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆధ్వర్యంలో మంగళవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు . అందులో భాగంగా మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా లోని అన్ని గనులు, డిపార్ట్మెంట్ లలో నల్ల బ్యాడ్జీలతో కార్మికులంతా నిరసన తెలియజేసి సింగరేణి ఆవిర్భావ దినోత్సవం బహిష్కరించారు. ఈ సందర్భంగా సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు కందికట్ల వీరభద్రయ్య , ముష్కె సమ్మయ్య , బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రానికే తలమానికమైన సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాలను సింగరేణి వ్యాప్తంగా సింగరేణి కార్మికులు, వారి కుటుంబ సభ్యులు అందరూ కలిసి అత్యంత వైభవంగా పండుగ నిర్వహించుకునే వారని, సింగరేణి యాజమాన్యం ప్రతి ఏడాది ఉత్సవాల కొరకు కేటాయించే నిధుల నుండి పూర్తిగా 15 శాతానికి తగ్గించి కేటాయించి నామమాత్రంగానే ఉత్సవాలు చేయాలని యాజమాన్యం తీసుకున్న నిర్ణయానికి వ్యతిరేకంగా కార్మికులంతా గుర్తింపు కార్మిక సంఘం ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసనలు తెలియజేసి కార్యక్రమాలను బహిష్కరించామన్నారు. ప్రతి ఏడాది సింగరేణి యాజమాన్యం శ్రీరాంపూర్ ఏరియాలో ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించదానికి 3 లక్షల 60 వేల నిధులను విడుదల చేసేదని దీనితో యాజమాన్యం సింగరేణి కార్మిక కుటుంబాలకు ముగ్గుల పోటీలు, ఆటలు, ఉత్తమ కార్మికులకు బహుమతులను ప్రధానం చేసేవారని కానీ దీనికి విరుద్ధంగా యాజమాన్యం ఈ ఏడాది నామమాత్రంగానే ఆవిర్భావ దినోత్సవం జరపాలని కేవలం 60 వేల రూపాయలు మంజూరు చేయడానికి తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. యాజమాన్యం సింగరేణి సంస్థకు సంబంధంలేని వాటికి కోట్లాది రూపాయలు ఖర్చులు చేస్తున్నారని, కానీ సంస్థ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిధులను కేటాయించకపోవడం దారుణమన్నారు. అందుకే తాము గుర్తింపు సంఘం గా యాజమాన్యం నామమాత్రంగా చేస్తున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బహిష్కరిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, సంపత్, నాగభూషణం, ఫిట్ కార్యదర్శిలు దాడి రాజయ్య, మురళీ చౌదరి, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, గునిగంటి నరసింహారావు, మారపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, విజయలక్ష్మి, సందీప్, కుమారస్వామి, సదానందం, ఎడ్ల సమ్మయ్య, మల్లికార్జున్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి బలం కార్మికులే..

- కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే ప్రాధాన్య అంశాలు
- మార్పులను అందిపుచ్చుకొని ముందుకుసాగితే సింగరేణికి సుస్థిర భవిష్యత్
- సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ బలం కేవలం ఉత్పత్తిలో కాదని, తరతరాల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర నమ్మకంతో పనిచేస్తున్న కార్మికులేనని, 137 సంవత్సరాలుగా ఈ సంస్థ దృఢంగా నిలబడటం వెనక వీరి కృషి ఉందని ఇన్చార్జి సీఎండీ డి.కృష్ణ భాస్కర్ కొనియాడారు . ఈ సందర్భంగా సింగరేణి పతాకాన్ని ఆవిష్కరించిన సీఎండీ డి.కృష్ణ భాస్కర్ సింగరేణి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంస్థ భవిష్యత్ దిశపై ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. కార్మికుల శ్రమ, క్రమశిక్షణ, పరస్పర విశ్వాసమే సింగరేణి అసలైన బలమని సింగరేణి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఇన్చార్జి సీఎండీ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికుల భద్రత, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి ప్రధాన ప్రాధాన్యాలని స్పష్టం చేశారు. ఇప్పటికే అమలులో ఉన్న పథకాలను మరింత మెరుగుపరచడం, పని పరిస్థితులను మరింత సురక్షితంగా చేయడమే లక్ష్యమని, ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా ప్రతీ ఒక్కరం కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ ఏడాది ఎన్నో వాతావరణ ప్రతికూలతలు, సాంకేతిక సవాళ్లు, మార్కెట్ మార్పులు ఉన్నప్పటికీ భద్రత ప్రమాణాలను పాటిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ ముందుకు సాగినట్లు గుర్తుచేశారు. ఈ ప్రయత్నంలో ప్రతీ గని కార్మికుడు, సూపర్ వైజర్, అధికారి చూపిన బాధ్యతలను ఆయన ప్రశంసించారు. రానున్న సింగరేణి భవిష్యత్ ను అందరం ప్రశ్నించుకోవాలని, వాటికి సమాధానాలు వెతుక్కోవాల్సిన బాధ్యత మనదే అన్నారు. ఈ దిశలోనే ఉత్పత్తి సామర్థ్యం, సంస్థ స్థిరత్వం, భవిష్యత్తు అవకాశాల కోసం మన అనుభవం, సామర్థ్యంతో రాణించే ఇతర రంగాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో, కీలక ఖనిజాలు, అనుబంధ రంగాల్లో అవకాశాలు ఉన్నాయా అనే అంశాన్ని మనం పరిశీలించడం ప్రారంభించామన్నారు. ఇవి ఇంకా ఆలోచన దశలోనే ఉన్నప్పటికీ, భవిష్యత్తును నిర్లక్ష్యం చేయకుండా ముందే సిద్ధమవ్వాలన్న భావనతోనే ప్రయత్నాలు సాగిస్తున్నామని వివరించారు. అలాగే ఇంధన రంగంలో జరుగుతున్న మార్పులను గమనిస్తూ, పునరుత్పాదక శక్తి వంటి రంగాల్లో సింగరేణి ఏ పాత్ర పోషించగలదో అన్న దానిపై కూడా ఆలోచన చేస్తున్నట్లు వెల్లడించారు. సామాజిక బాధ్యతలో భాగంగా, పరిసర ప్రాంతాల అభివృద్ధి, విద్య, ఉపాధి అవకాశాల విషయంలో సింగరేణి తన వంతు పాత్రను కొనసాగిస్తోందని వివరించారు. సింగరేణి లో మహిళా శక్తి పెరుగుతున్న తీరు, గనుల్లో, ఆపరేషన్లలో, రక్షణ బృందాల్లో మహిళల భాగస్వామ్యం సింగరేణి పరిణతికి గొప్ప సూచికగా అభివర్ణించారు. రెస్క్యూ జట్లు, గనుల నిర్వహణకు జాతీయ స్థాయిలో వచ్చిన గుర్తింపులతో స్ఫూర్తి పొందుతూ మన పనితీరును మరింతగా మెరుగు పరచుకోవాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. సరైన వేగంతో, సరైన దిశలో, పరస్పర విశ్వాసంతో ముందుకు సాగితే, సింగరేణి తన సుస్థిరతను కాపాడుకుంటూ మారుతున్న కాలానికి తగినట్టుగా మారగలదన్న నమ్మకం ఉందని ఆయన భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూవ్మెంట్) బి.వెంకన్న, అడ్వైజర్ ఫారెస్ట్రీ మోహన్ పరిగెన్, జీఎం(కో ఆర్డినేషన్) టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థ ను లాభాల బాటలో పయనించే విధంగా అవిరళ కృషి చేసిన ఘనత సింగరేణి విశ్రాంత ఉద్యోగులదే



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి సంస్థ ను లాభాల బాట పయనించే విధంగా అవిరళ కృషి చేసిన ఘనత సింగరేణి విశ్రాంత ఉద్యోగులకే దక్కుతుందని వీరి సేవలను యాజమాన్యం , ప్రభుత్వాలు పట్టించుకోక పోవడం చాన సోషనీయం అని మంచిర్యాల జిల్లా సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు అన్నారు . 137 వ సింగరేణి ఆవిర్భావ దినోత్సవాన్ని మంగళవారం జిల్లా కేంద్రంలో సింగరేణి విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆద్వర్యం లో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా వివిధ క్యాటగరీలలో సింగరేణి తల్లి కి సేవలందించిన విశ్రాంత ఉద్యోగులకు ఘనంగా సన్మానం చేశారు . ఈ సందర్భంగా 30-35 సంవత్సరాలు సింగరేణి తల్లి కి వివిధ రంగాలలో తమ సేవలను అందించిన సింగరేణి విశ్రాంత ఉద్యోగులకు వారు చేసిన సేవలను కొనియాడుతూ పూల బోకేలు అందజేసి శాలువాలతో ఘనంగా ఆత్మీయ సన్మానం చేసినారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గజెల్లి వెంకటయ్య మాట్లాడుతూ, 1991-92 లో లక్ష పదహారు వేల మంది కార్మికులతో కలకలాడిన సింగరేణి సంస్థ ప్రస్తుతం కార్మికుల సంఖ్య ను 40 వేల మంది కార్మికుల తోనే సింగరేణి సంస్థ నడుస్తుందనే విషయాన్ని గమనించగలరని కోరారు. 1996 ప్రాంతంలో సింగరేణి సంస్థ లో కొందరు అధికారుల అనాలోచిత నిర్ణయాల వల్ల నష్టాల ఊబిలో కూరుకుపోయిన సింగరేణి సంస్థ ను ఆరోజుల్లో 35-40 సంవత్సరలు వివిధ రంగాలల్లో తమ రక్తాన్ని ధారపోసి ఉత్పత్తి ఉత్పాదన పెంపు దలకు కృషి చేసి సంస్థ బిఐఎఫ్ఆర్ కు పోయే సందర్భంలో సింగరేణి కార్మికులే తిరిగి అదే విధంగా గత 28 సంవత్సరాల నుంచి పెంపుదలకు నోచుకోని కోల్ మైన్స్ పెన్షన్ పెంచాలని పెరిగిన గ్రాడ్యూటీ సీలింగ్ కూడా సింగరేణి విశ్రాంత ఉద్యోగులు ఎదురుకునే వివిధ సమస్యలను కూడా పరిష్కరించాలని ఈ సందర్భంగా సింగరేణి యాజమాన్యన్ని కూరారు. సింగరేణి ఆవిర్భావ దినోత్సవలను ఘనంగా కార్మికుల మనోభావులకు అనుగుణంగా నిర్వహించకుండా ఉత్సవాలకు కేటాయించే నిధులకు కొత్త పెట్టి జి.ఎం ల కార్యాలయాల ఆవరణలో తు తు మంత్రం గా ఆవిర్భావ వేడుకలన్ నిర్వహించాడాన్నీ సింగరేణి విశ్రాంత కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు .

# టిడిపిపై అర్థరహితమైన ఆరోపణలు, తిరిగి ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలను కేసీఆర్ మానుకోవాలి



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తూ తెలుగుదేశం పార్టీపై అర్థరహితమైన ఆరోపణలు చేయడం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మానుకోవాలని టిడిపి పట్టణ అధ్యక్షులు, టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు టీ మణి రామ్ సింగ్ తెలిపారు . కేసీఆర్ తెలుగుదేశం పార్టీపై ,ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు పై చేసిన ఆరోపణలను ఖండించారు తెలుగుదేశం పార్టీ ముఖ్య కార్యకర్తల నాయకుల సమావేశం పార్టీ ఆఫీసులో మంగళవారం ఏర్పాటు చేశారు . కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ , డిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం ప్రెస్మీట్లో గోదావరి కృష్ణ తదితర ప్రాజెక్టులపై ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్ర నారా చంద్రబాబు నాయుడు జలదోపిడి చేస్తున్నారని, తెలంగాణ వాటి నీళ్లు ఆంధ్రకు ఎత్తుకెళుతున్నారని జల దోపిడీ చేస్తున్నారని ప్రాంతీయ విభేదాలు సృష్టించే ప్రయత్నాలు చేశారని అన్నారు . తెలుగుదేశం పార్టీపై అర్థరహితమై ఆరోపణలు చేయడం మానుకోవాలని, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పై ప్రచారాలు చేసి అదే అబద్ధపు ప్రచారలు చేసి కెసిఆర్ అధికారంలోకి వచ్చారని, మీరు గత పది సంవత్సరాలు తెలంగాణ ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని, మనిషికి మూడు ఎకరాల స్థలం ఇస్తానని, ప్రతి ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తానని సింగరేణి బొందల గడ్డ గా కానివ్వనని ఓపెన్ కాస్టకు వ్యతిరేకమని, ఓపెన్ కాస్ట్ చేస్తే దంపరులకు అడ్డంగా పడుకుంటానని, కాలేశ్వరం ప్రాజెక్టును కూలేశ్వరం ప్రాజెక్టుగా కట్టి మీ కూతురైన కవిత ఫోన్ టాపింగ్ తో సహా మీ మంత్రులై కూడా ప్రతిపక్ష నాయకుల ఫోన్ టాపింగ్ చేసినట మీరు మచ్చలేని మా తెలుగుదేశం పార్టీ అధినేతను ఎలాంటి నైతిక హక్కు మీకు లేదని విమర్శించారు. మహబూబ్నగర్ జిల్లాకు వెళ్లి కుర్చీ వేసుకుని ప్రాజెక్టులను పూర్తి చేస్తానని 10 సంవత్సరములు అధికారంలో ఉండి ఎందుకు చేయలేదని, కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో కోట్లు చేతులు మారాయని, మీ కూతురు దుమ్మెత్తి పోస్తుంటే వాటికి సమాధానం చెప్పలేక అధికారం పోయినాక రెండు సంవత్సరాలు ఫామోజుల్లో పడుకుని మరలా ప్రజా లో భావిద్యోగాలను రెచ్చగొట్టి రాజకీయ పబ్బం గడుపుకోవాలని చూస్తున్నారన్నారు . రాష్ట్రం విడిపోయి 12 సంవత్సరాలు అవుతున్న ఇంకా సిబిఎన్ ను విమర్శించడం ఎంతవరకు సమంజసమని విశాఖపట్నంలో చంద్రబాబు ప్రభుత్వం పరిశ్రమల కోసం అమరావతి రాజధాని నిర్మాణం ఎం ఓ యు చేసుకున్న వాటిలో ఆ టెండర్లలో పేర్లు కూడా ఉన్నాయని కెసిఆర్ మాట్లాడారు. అలాంటి బినామీ పేర్లతో మీ మిత్రుడు జగన్మోహన్ రెడ్డి హయాంలోనే జరిగాయని కెసిఆర్ కు గుర్తు చేస్తున్నామని అన్నారు . ఫామ్ హౌస్ కే పరిమితమైన కెసిఆర్ బయటకి వచ్చి నిరంతరం ప్రజల కోసం కష్టపడి ఎన్ని తుఫాను వచ్చినా అతలాకుతలమైన ప్రజల్లో వెంట నేనున్నానని నిరంతరం ప్రజల కోసం కష్టపడే విజన్ చరిత్ర కలిగి ఉన్న నాయకుడు చంద్రబాబు నాయుడును విమర్శించే ముందు నీ గత చరిత్ర తెలుసుకోవాలని మాట్లాడాలని, లేకపోతే ప్రజలు గుణపాఠం చెప్పే రోజులు దగ్గరికి వస్తున్నాయన్నారు . ఈ సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఓ జీవరత్నం, పట్టణ ప్రధాన కార్యదర్శి గద్దల నారాయణ, ఎస్సీఎన్ను ఉపాధ్యక్షులు బొల్లు మల్లయ్య, సిహెచ్ రమేష్, ఎండి హసన్, తిరుపతి, ఎస్ ఎస్ పాండే, ఓదేలు, మాదాసి గోపాల్, బి సత్యనారాయణ, హరిబాబు, గోమాస వెంకటేష్, జి రాజన్, ఎం రాజయ్య లు పాల్గొన్నారు.

# మాజీ సిఎండి ఎన్ .బలరాం నాయక్ ను సన్మానించిన సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి కాలరీస్ బీసీ, ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి మాజీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర ఎం. బలరాం నాయక్ ను మంగళవారం బదిలీ వీడ్కోలు కారక్రమలో ఘనంగా సన్మానించారు. సింగరేణి సంస్థకు గత 7 సంవత్సరాలుగా అందించిన విశిష్ట సేవలను గుర్తించి ప్రత్యేకంగా అభినందనలు కూడా తెలిపారు . ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు .సింగరేణి చరిత్రలో గత 100 సంవత్సరాలుగా బీసీలకు లేని గుర్తింపును మన అసోసియేషన్ వారి దృష్టికి తీసుకువెళ్లిన సందర్భంలో, బీసీలకు తప్పకుండా న్యాయం చేస్తానని వారు హామీ ఇచ్చారని, ఆ హామీని కార్యరూపం దాల్చే విధంగా, సంస్థలో తొలిసారిగా చీఫ్ లైజన్ ఆఫీసర్ను నియమించడం, అలాగే అన్ని ఏరియాల్లో ఏరియా లైజన్ అధికారులను నియమించడం జరిగిందన్నారు .అదేవిధంగా, మన ఆరాధ్య దైవమైన మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని తొలిసారిగా అధికారికంగా నిర్వహించేందుకు అన్ని ఏరియాల్లో ప్రత్యేక నిధులను ఎం. బలరాం నాయక్ విడుదల చేయించారని అన్నారు . అంతేకాకుండా, అసోసియేషన్ సెంట్రల్ కమిటీకి సింగరేణి క్వార్టర్ను ఆఫీస్గా అలాట్ చేసి, ఆ క్వార్టర్కు అవసరమైన మరమ్మతుల కోసం ప్రత్యేక నిధులను కూడా మంజూరు చేయడం జరిగిందని, అసోసియేషన్కు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎం. బలరాం నాయక్ నను , అసోసియేషన్ తరపున చిరు సన్మానంతో గౌరవించడం జరిగిందని తెలిపారు .ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు అమీర్ శెట్టి నాగేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ వెన్నం వెంకటేశ్వరరావు , జనరల్ సెక్రటరీ నల్లపూరి రమేష్ , చీఫ్ లైజన్ ఆఫీసర్ పి. హరి శంకర్ , కార్పొరేట్ కమిటీ అడ్వైజర్ ఎడవల్లి యాదగిరి , జాయింట్ సెక్రటరీ కె.వి. ప్రకాష్ , ట్రెజరర్ కోల హరీష్ ల ఆధ్వర్యంలో ఎం. బలరాం నాయక్ ఐఆర్ఎస్ని శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ కమిటీ నాయకులు జి. వెంకట స్వామి , విజయ్ చందర్, వెంకటేశ్వర్లు , నరేష్ , మోహన్ , కొత్త శ్రీనివాస్ , చంద్రశేఖర్ , సురేష్, తదితరులు పాల్గొన్నారు.



# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**జన్నారం,డిసెంబర్23(ప్రజాజ్యోతి):** జన్నారం ఎఫ్డివో రామ్మోహన్ కు అందిన సమాచారం మేరకు జన్నారం డివిజన్ లోని ఇందన పెల్లి సెక్షన్ పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న డాక్టర్ను పట్టుకున్నట్లు ఇంధనపెల్లి ఎఫ్.ఆర్.ఓ లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అటవీ ప్రాంతంలో ఈకో సెన్సిటివ్ జోన్లో అక్రమంగా ఇసుక రవాణా చేసిన నిలువ ఉంచిన అట్టి వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు అదేవిధంగా అక్రమ కలప రవాణా చేసిన వన్యప్రాణులను వేటాడిన వారిపై అటవీశాఖ చట్టాల ద్వారా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమంగా ఇసుక రవాణా చేసిన, కలప రవాణా చేసిన, వన్య ప్రాణులను వేటాడిన వారి సమాచారం తమకు అందిస్తే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో బీట్ అధికారులు శ్రీనివాస్, తన్వీర్ పాష బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు

# పత్తి కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**తాండూర్ డిసెంబర్ 23, ప్రజాజ్యోతి:** రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియ చేపట్టిందని, ఈ క్రమంలో కొనుగోలు ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని తాండూర్ మండలం రేపల్లెవాడలో గల మహేశ్వరి కాటన్ జిన్నింగ్ మిల్లును సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సిసిఐ ద్వారా రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం నాణ్యమైన పత్తిని కొనుగోలు చేసి రైతులకు మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈసారి రైతుల సౌకర్యార్థం కపాస్ కిసాన్ యాప్ ద్వారా కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులు దళారీలను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సి సి ఐ కొనుగోలు కేంద్రాలలో నిబంధనల ప్రకారం పత్తిని విక్రయించి మద్దతు ధర పొందాలని, ఈ సంవత్సరం క్వింటాల్ పత్తికి 8 వేల 110 రూపాయలుగా మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని తెలిపారు. అధిక దిగుబడి సాధించిన రైతులు తమ పరిధిలోని వ్యవసాయ విస్తరణ అధికారుల వద్ద ఆన్ లైన్ లో వివరాలు నమోదు చేసి ధ్రువీకరించుకోవాలని, పంట ఉత్పత్తి ఆధారంగా కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.



# యువతను క్రీడల్లో ప్రోత్సహించడానికే ప్రతి ఏడాది క్రికెట్ టోర్నమెంట్

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** నేటి యువత చెడు వ్యసనాలకు అలవాటు కాకుండా జీవిత లక్ష్యం పై దృష్టి సారించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి, ఆకాంక్షించారు. భారత రత్న స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి జయంతి సందర్భంగా రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 8వ అటల్ బిహారీ వాజపేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ను మంగళవారం బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి మంచిర్యాల పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ప్రారంభించారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజపేయి ని స్ఫూర్తిగా తీసుకుని యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఫిట్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏడాది ఈ టోర్నమెంట్ ను నిర్వహిస్తున్నామని తెలిపారు. అటల్ బిహారీ వాజపేయి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, బియ్యాల సతీష్ రావు, బెల్లంకొండ మురళి, మెరెడికొండ శ్రీనివాస్, బుద్దారపు రాజమౌళి, బోయిని దేవేందర్, బింగి సత్యనారాయణ, చిరంజీవి, వేణు, దేవరకొండ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని అంబేద్కర్ విగ్రహానికి వినతి



**మంచిర్యాల/సిసిసి , 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** అ మంచిర్యాల జిల్లా సీసీసీ కార్నర్ లో కేంద్ర ప్రభుత్వం 50 శాతం సీలింగ్ రిజర్వేషన్లు ఎత్తివేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గత 40 సంవత్సరాలుగా మేము ఎంతో మాకంత వాటాకై ఉద్యమాలు నడుస్తున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం సుప్రీం కోర్టు 50 శాతం రిజర్వేషన్ల దాటొద్దని తీర్పును బూచిగా చూపిస్తుందని, రాజ్యాంగంలో ఎక్కడ 50 శాతం రిజర్వేషన్లు దాటరాదని ఎక్కడ లేదని అన్నారు . సుప్రీంకోర్టు జడ్జీలు నలుగురు కలిసి తీసుకున్న నిర్ణయం మాత్రమే అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లతో 50 శాతం సీలింగ్ దాటిందని దానికి ఏ సీలింగ్ అడ్డురాదని రాజ్యాంగ సవరణ ద్వారా 10 శాతం రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లపై రాజ్యాంగ సవరణ చేసి విద్యా ఉద్యోగ స్థానిక సంస్థలలో చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నామని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, రాష్ట్ర నాయకులు గజ్జెల్లి వెంకటయ్య, శాఖపూడి భీమ్ సేన్, చంద్రగిరి చంద్రమౌళి, అంకం సతీష్, రామగిరి రాజన్న, చారి, ధర్మాజీ మల్లేష్, చెలిమెల అంజయ్య, వేముల కిరణ్, చీరాల, తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల ఉచిత వైద్య సౌకర్యాలకోసం హైదరాబాద్ సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ను ప్రారంభించాలి

**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు అన్ని రకాల ఉచిత వైద్య సౌకర్యాలకై త్వరగా హైదరాబాద్ లో సూపర్ స్పెషలిటీ హాస్పిటల్ ప్రారంభించాలని, సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ , ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు . సింగరేణి సంస్థ ఆవిర్భవించి 137 సంవత్సరాలు గడిచిన సందర్భంగా సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లలిత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నాగోల్ లో సింగరేణి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు కార్యక్రమాలకు రిటైర్డ్ ఉద్యోగులు కూడా పాల్గొనాలని తెలిపారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, రిటైర్డ్ ఉద్యోగులకు కనీస పెన్షన్ 10 వేలను చెల్లించాలని ఈ సభ ముఖంగా డిమాండ్ చేస్తున్నామన్నారు .సింగరేణి రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలపై చర్చించామని,ఈ ఆత్మీయ సమ్మేళనం కు దాదాపు 300 రిటైర్డ్ ఉద్యోగులు హాజరుకావడం జరిగిందన్నారు . ఈ సందర్భంగా వయో వృద్దుడైన కలవల రాజం కు "భీష్మ"అవార్డ్ ను ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు. అసోసియేషన్ నూతన క్యాలండర్ స్పాన్సర్ చేసిన డిడిఎచ్ రెనోవా క్యాన్సర్ సెంటర్ కు కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు సామంతుల నర్సింగ్ రావు, విజయ్ బాబు, టి.ఉమాకర్, జి.వి.రాజి రెడ్డి,బి.రాజయ్య, కె.బీరయ్య, శ్రీమతి భుజంగ సేన, టి.కమలాకర్ రావు.కె.రాజయ్య,మాతంగి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.ఈ సమావేశంకు హాల్, భోజన ఏర్పాట్లు చేసిన సామంతుల నర్సింగ్ రావు కు అసోసియేషన్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.





# కన్నెపల్లి గ్రామంలో అభివృద్ధికి తొలి అడుగు..,..

**కొలువుదిరిన,నూతన సర్పంచ్ మోర్లె పార్వతి...**

**చింతలమానేపల్లి:డిసెంబర్ 23,(ప్రజాజ్యోతి):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కౌటాల మండలం కేంద్ర పరిధిలోని కన్నెపల్లి గ్రామంలో నూతన పాలకవర్గం ఏర్పడిన మరుసటి రోజే,కొలువు దిరిననూతన సర్పంచ్ మోర్లె పార్వతి ఆదేశాల మేరకు గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో ఏర్పడిన డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకొని వెంటనే డ్రైనేజీలను శుభ్రం చేయించడం జరిగిందని, రైతులు చేన్లకు, పొలాలకు వెళ్లే రహదారిపై గుంతలుఏర్పడం తో రవాణాకు ఇబ్బందులుగుర్తించి, గమనించి అక్కడ మొరం (మట్టి) ట్రిప్పులు వేయించి, రైతులకు రహదారిని సరిచేయించారు. నూతన పాలకవర్గం బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రజల సమస్యలపై స్పందిస్తూ చేపట్టిన ఈ చర్యలతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో కూడా గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని సర్పంచ్ మోర్లె పార్వతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గడ్డల సత్యనారాయణ కొత్త ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నిక

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ జిల్లా జంకాపూర్‌లోని రైతు వేదిక వద్ద ఆదివారం జరిగిన ఆత్మ కమిటీ సమావేశంలో గడ్డల సత్యనారాయణ గారు నూతన ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా పలు స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు. సత్యనారాయణ ఎన్నికైన తర్వాత ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. అజ్మీరా శ్యామ్ నాయక్ గడ్డల సత్యనారాయణ ని చైర్మన్‌గా ఎన్నిక కావడంపై హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్, కెరమెరి మరియు తిర్యాణి మండలాల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో ఆత్మ కమిటీ యొక్క భవిష్యత్తు ప్రణాళికలు, రైతుల సంక్షేమం కోసం చేపట్టవలసిన కార్యక్రమాలపై చర్చ జరిగింది. గడ్డల సత్యనారాయణ తన బాధ్యతలను బాధ్యతపూర్వకంగా చేపట్టి, సమగ్ర ప్రణాళికతో వర్క్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశం స్థానిక ప్రజల కోసం, రైతుల సంక్షేమం కోసం ఆత్మ కమిటీ కొత్త అధ్యాయం ప్రారంభమైన ఘట్టంగా గుర్తించబడింది.వారు పేర్కొన్నారు



# ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చెక్ పంపిణీ కార్యక్రమం

**తాండూర్ డిసెంబర్ 23 ప్రజాజ్యోతి:** తాండూర్ తెలంగాణ గ్రామీణ బ్యాంకు మరియు భీమిని సి.ఎఫ్.ఎల్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన కింద చెక్ పంపిణీ జరిగింది.ఈ సందర్భంగా లబ్ది వొద్నాల, లక్ష్మి కీ నామినీ వొద్నాల. శంకర్ కి రూ.2 లక్షల విలువైన చెక్కును తాండూర్ టీజీబీ బ్యాంకు మేనేజర్ విశ్వేశ్వరరావు మరియు ఆర్ బి ఐ, సి ఎఫ్. ఎల్ కౌన్సిలర్ ఎన్నం. అశోక్ అందజేశారు.ఈ సందర్భంగ బ్యాంకు మేనేజర్ విశ్వేశ్వరరావు మాట్లాడుతూ, “ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ కలిగి ఉండటం అవసరం. ముఖ్యంగా ఎస్బీఐ జనరల్ ఇన్సూరెన్స్ ద్వారా రూ.2000తో పాలసీ తీసుకుంటే ప్రమాద మరణం జరిగితే నామినీకి రూ.40 లక్షల పరిహారం అందుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఈ ఇన్సూరెన్స్ చేసుకోవాలి” అని తెలిపారు.సి ఎఫ్ ఎల్ కౌన్సిలర్ అశోక్ మాట్లాడుతూ, “18 నుండి 70 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరూ ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన,18 నుండి 50 లోపు వారు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకాలలో చేరాలి. ఏ. పీ .వై ఇవి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించే పథకాలు” అని సూచించారు అలాగే ఖాత కలిగి 10 సంవత్సరాలు పూర్తయిన అందరూ రీ. కె .వైసీ. చేసుకోవాలని, ఆర్.బి.ఐ., డి .ఈ.ఏ .ఫ్. ఫండ్ గురించి అందరూ అవగాహన పెంచుకోవాలని 1.84 లక్షల కోట్లు ప్రజల డబ్బులు క్లెయిమ్ చేసుకోకుండా బ్యాంక్ ల వద్ద ఉన్నట్లు ప్రభుత్వం పేర్కొంది అని వాటిని సరైన పద్ధతి లో మీ డబ్బులు మీరు తిరిగి పొందొచ్చు అని అన్నారు.ఖాత లో డబ్బులు వేసి కానీ లేదా పెట్టుబడులు పెట్టి కానీ ఇన్సూరెన్స్ డబ్బులు క్లెయిమ్ ఐ పొందని వి 10 సంవత్సరాలు ఉపయోగించకుండా వదిలేస్తే అవి ఆర్. బి .ఐ. డి .ఈ .ఏ. ఫండ్ కి బదిలీ చేయబడతాయి ,ఇలా బ్యాంక్స్, సెబీ, ఐ .ఆర్. డి .ఏ. ఐ., పీ .ఫ్ .ఆర్ .డి .ఏ.



వద్ద 1.84 లక్షల కోట్ల రూపాయలు ఉన్నాయి అని వాటిని పొందడానికి ఆర్. బి. ఐ., ఉద్గమ్ పోర్టల్ ని తీసుకొని వచ్చింది, కాబట్టి అలాంటి పాత ఖాతాలు ఉన్న వారు ఒకసారి బ్యాంక్ లో కానీ ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో కానీ ఉద్గామ్ పోర్టల్ లో కానీ చెక్ చేసుకోవచ్చు ఈ ప్రకీయ లో సి. ఎఫ్.ఎల్., కౌన్సిలర్స్ మీకు సహాయం చేస్తారు. కాబట్టి మీ డబ్బు మీ హక్కు అని ప్రభుత్వం కూడా కార్యక్రమలు చేస్తున్నాయి అన్నారు అందరూ బ్యాంక్ కి సంబంధించిన ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అదేవిధంగా బ్యాంకు అకౌంటెంట్ సూర్యకాల మాట్లాడుతూ, సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన అవసరమని, ఇప్పుడు ఎక్కువగా జరుగుతున్న డిజిటల్ అరెస్ట్, ఓ టీ పీ షేరింగ్, ఏ పి కే ఫైల్స్, అన్నోన్ లిక్స్ క్లిక్ చేయడం, ఆన్లైన్ స్కామ్స్ వంటి 40 రకాల సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు ,ఎవరికైనా సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు, ఖాత కలిగిన బ్యాంక్ లో ఫిర్యాదు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తాండూర్ బ్యాంక్ మేనేజర్ విశ్వేశ్వరరావు, బ్యాంక్ సిబ్బంది కోటేశ్వర్,ప్రణిత,సూర్యకాల, నిర్మల, సి ఫ్ ల్ కౌన్సిలర్ రవి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.ఖ

# ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలతో ఉండాలి , అన్ని కులాలు మతాల వారు ఒకటై ఈ దేశానికి తోడ్పడాలి


**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ప్రతి ఒక్కరూ ఆరోగ్యాలతో ఉండాలని, అన్ని కులాలు, మతాల వారు అందరూ ఒకటై ఈ దేశానికి తోడ్పడాలని కమిటీ సభ్యులు కోరారు .మంచిర్యాల జిల్లా కేంద్రంలోని చెల్లె షరీఫ్ వద్ద రాజస్థాన్ రాష్ట్రం లో ప్రసిద్ధి గాంచిన హజరత్ ఖ్వాజా మొయినుద్దీన్ రహమతుల్లా హి తల అలై అజ్మీర్ షరీఫ్ 814 వ ఉరుసు ఉత్సవాల వాలా సందర్భంగా, ఖాజా గరీబ్ నవాజ్ మంచిర్యాల పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు మంగళవారం మధ్యాహ్నం 1 నుంఛి 3 గంటల వరకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు . కుల మతాలకు అతీతంగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు . మన దేశమే కాకుండా ఇతర దేశాల నుండి కూడా అజ్మీర్ షరీఫ్ ఖాజా గరీబ్ నవాజ్ దర్గాకు చాదర్ గంధాన్ని ప్రతి ఒక్కరూ సమర్పించడం జరుగుతుందని, ప్రతి సంవత్సరం అనేక కార్యక్రమాలు సేవా కార్యక్రమాలు తమ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని, భక్తులు వారి మొక్కులను చెల్లించుకోవడం జరిగిందన అన్నారు . సాయంత్రం 6 నుంఛి రాత్రి 12 గంటల వరకు మహారాష్ట్రకు చెందిన



కళాకారులచే కవ్వాలి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ కవ్వాలి కార్యక్రమానికి మత గురువులు పాల్గొంటారని, ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో కులమతాలకు అతీతంగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో ఖాజా గరీబ్ నవాజ్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ షాకీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి బాబు భాయ్, ఉపాధ్యక్షులు ఎండి సోయల్ ఖాన్, అడ్వైజర్ మాజీ కౌన్సిలర్ సయ్యద్ హబీబ్, కోశాధికారి అలీమ్ తాజి, సమీర్, మజార్, షాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంపై ఫిర్యాదు

**జైపూర్: డిసెంబర్ 23 (ప్రజాజ్యోతి):** అంగన్వాడి కేంద్రంపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేసినట్లు బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు ముల్కల్ల రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు,జైపూర్ మండలంలోని వేలాల గ్రామం అంగన్వాడీ కేంద్రంలో విధుల నిర్వహణపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అంగన్వాడీ టీచర్ ఉదయాన్నే విధులకు రావడం లేదని, పిల్లలకు ఇవ్వాల్సిన బాలామృతం, గుడ్లు పంపిణీ చేయడం లేదని బీఎస్పీ పార్టీ జిల్లా కమిటీ అధ్యక్షులు అధికారులకు ఫిర్యాదు చేశారు,




అలాగే గర్భిణీ స్త్రీలు, చిన్నారులకు అందించాల్సిన పోషకాహారాన్ని నిలిపివేసి, పిల్లలు రాకపోయినా హాజరు నమోదు చేసి సరుకులు తప్పుడు లెక్కలు చూపిస్తున్నారని ఆరోపించారు.గతంలో కూడా జిల్లా వ్యాప్తంగా పలు అంగన్వాడీ కేంద్రాలపై ఆరోపణలు రావడంతో, జైపూర్ మండలం మొత్తం అంగన్వాడీ కేంద్రాలపై సమగ్ర విచారణ జరపాలని ప్రజలు కోరుతున్నారు.



# క్రీడాకారులకు టీ–షర్ట్‌లు , బ్యాట్ లను అందించిన మాజీ కౌన్సిలర్

**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణం గవర్నమెంట్ కాలేజీ గ్రౌండ్‌లో జరుగుతున్న క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న సాయి కుంట యూత్ యువకులకు టీ–షర్ట్‌లను బ్యాట్ లను మన మంచిర్యాల మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ సుధమల్ల హరికృష్ణ స్పాన్సర్ చేశారు .వాటిని మంగళవారం క్రీడాకారులకు అంద జేశారు . ఈ సందర్భంగా సాయి కుంట యువకులు మాట్లాడుతూ, ప్రతి ఏడాది క్రీడల్లో మమ్మల్ని ప్రోత్సహిస్తూ, మా సాయి కుంట గ్రౌండ్‌ను క్లీన్ చేయిస్తూ, అన్ని సందర్భాల్లో మాకు తోడు నిలిచిన హరికృష్ణ అన్నకు మా అందరి హృదయపూర్వక ధన్యవాదాలన్నారు .

# ప్రభుత్వము నుంఛి రావలసిన 47 వేల కోట్ల అంశాన్ని యాజమాన్యం పక్కనపెట్టింది



**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** ప్రభుత్వము నుంఛి రావలసిన 47 వేల కోట్ల అంశాన్ని యాజమాన్యం పక్కనపెట్టి, కార్మికుల హక్కులపై దాడి చేయటం సమంజసం కాదని సింగరేణి కాల రీస్ వర్కర్స్ యూనియన్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య తెలిపారు . శ్రీరాంపూర్ ఏరియాలో యాజమాన్యం జరిపిన సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలన అన్ని గనులు, కార్యాలయాల్లో సింగరేణి ఆవిర్భావ వేడుకలను బహిష్కరించిన గుర్తింపు సంఘం, సింగరేణి కార్మికులు సింగరేణి 137 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బహిష్కరింఛి నిరసన తెలిపారు . ఈ సందర్భంగా యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ముస్కే సమ్మయ్య మాట్లాడుతూ, ఈరోజు అంగరంగ వైభవంగా జరగాల్సిన సింగరేణి డే వేడుకలు నామమాత్రంగా, పేలవంగా జనరల్ మేనేజర్ కార్యాలయానికే పరిమితం చేస్తూ జరపడాన్ని బొగ్గు గని కార్మికులు జీర్ణించు కోలేకపోతున్నారన్నారు . దీనిని దృష్టిలో పెట్టుకొని సింగరేణి అంతటా నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపి ఈ చర్యను ఖండించాలని గుర్తింపు సంఘం పిలుపునివ్వడం జరిగిందని, ఈ పిలుపులో భాగంగా శ్రీరాంపూర్ లోని ఎస్ఆర్పి 3 అండ్ త్రీ ఏ గనిలో గని కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి దిక్కులు పీక్కటిల్లె నినాదాలతో యాజమాన్య చర్యను తీవ్రంగా ఖండించారన్నారు . ఇదే కాకుండా సింగరేణిలో మ్యాన్ పవర్ ఎక్కువైందని మెడికల్ బోర్డును పెండింగ్లో పెట్టడం, అలాగే 150 మస్టర్లు తప్పకుండా చేయాలని కండిషన్తో ఉన్న సర్క్యులర్ కార్మికులను ఇబ్బంది పెడుతుంది. కార్మికులకు బదిలీ అవకాశం లేకుండా మూడు సంవత్సరాలు ఒకే ఏరియాలో చేసినట్లయితేనే ట్రాన్స్ఫర్ కు దరఖాస్తు చేసుకోవచ్చును అనేది కూడా ఇబ్బందిగా మారిందని తెలిపారు . మారు పేర్లతో పని చేస్తున్న ఉద్యోగులపై ఆకాశ రామన్న ఉత్తరాలతో విజిలెన్స్ వారితో ఎంక్వయిరీ చేయించి డిస్మిస్ చేయడం అత్యంత దారుణమని, 40 సంవత్సరాలు పనిచేసే ఇన్వాల్యుడేషన్ అయినా ఉద్యోగి కుమారుడికి ఉద్యోగ దరఖాస్తు చేసుకుంటే విజిలెన్స్ ఎంక్వయిరీ చేసి మీ తండ్రిగారే మారుపేరుపై చేశారని, మీ తాతగారే మారుపేరుపై చేశారని ఆ వారసులకు ఉద్యోగం ఇవ్వకపోవడం హేయమైన చర్య అన్నారు .

# మాల మహానాడు మండల అధ్యక్షుడిగా లింగాల రాజశేఖర్ ఎన్నిక

**జైపూర్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి):** మాలల హక్కులు, సామాజిక న్యాయం సాధన లక్ష్యంగా పనిచేస్తున్న మాల మహానాడు సంఘం జైపూర్ మండల అధ్యక్షుడిగా లింగాల రాజశేఖర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండలంలోని పెగడపల్లి గ్రామంలో నిర్వహించిన మాల మహానాడు మండల స్థాయి సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశానికి మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గడిమల్ల చిన్నయ్య, రాష్ట్ర అధ్యక్షులు బూరుగుల వెంకటేష్, జిల్లా అధ్యక్షులు తంబల రాజేష్‌లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని నడిపించారు. సంఘం బలోపేతానికి, దళితుల హక్కుల సాధనకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా పోరాటాలు నిర్వహించడంలో లింగాల రాజశేఖర్ చేసిన సేవలను గుర్తించి ఆయనను మండల అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మాల మహానాడు వేదికగా దళితుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామ స్థాయి నుంచి మండల స్థాయి వరకు సంఘాన్ని



మరింత బలోపేతం చేసి, యువతను ఉద్యమాల్లో భాగస్వాములను చేయాలని నూతన అధ్యక్షుడికి సూచించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్ పైన మోహన్, జిల్లా కార్యదర్శి బడుగు తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు బడికల సమ్మయ్య, చెన్నూరు టౌన్ అధ్యక్షులు నవీన్, చెన్నూరు మండల అధ్యక్షులు తోకల రమేష్‌తో పాటు పలువురు సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన లింగాల రాజశేఖర్‌కు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఎస్టిపిపిలో జాతీయ పతాకావిష్కరణ




## 100 మిలియన్ టన్నుల లక్ష్యంతో ముందుకు సింగరేణి

**జైపూర్, డిసెంబర్ 23:(ప్రజా జ్యోతి):** సింగరేణి సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం జైపూర్ మండలం లోని ఎస్టిపిపి ప్రాంగణంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్టిపిపి ఈడీ సిహెచ్ చిరంజీవి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఉదయం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన ప్రసంగిస్తూ, సింగరేణి సంస్థకు 137 సంవత్సరాల ఘన చరిత్ర ఉందన్నారు. మొదట దక్కన్ కంపెనీగా ప్రారంభమైన సంస్థ 1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీగా రూపుదిద్దుకుందని తెలిపారు. ఈ సంస్థలో పనిచేయడం ప్రతి ఉద్యోగికీ గర్వకారణమని, సింగరేణి వల్ల వేలాది కుటుంబాలు జీవనోపాధి పొందుతున్నాయని పేర్కొన్నారు.

గతంలో ఎప్పుడూ లేని విధంగా 72 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యానికి గాను 71.93 మిలియన్ టన్నుల ఉత్పత్తిని సాధించడంతో పాటు, 65.26 మిలియన్ టన్నుల బొగ్గును వినియోగదారులకు సరఫరా చేయగలిగామని వివరించారు. రాబోయే ఐదు సంవత్సరాల్లో 100 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోందన్నారు. సింగరేణి వ్యాపార విస్తరణలో భాగంగా థర్మల్ మరియు సోలార్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లోకి అడుగుపెట్టి దేశంలోనే అత్యుత్తమ ప్లాంట్లలో ఒకటిగా ఎస్టిపిపి నిలిచిందని తెలిపారు. ప్లాంట్ ప్రాంగణంలో మరో 800 మెగావాట్ల అల్ట్రా సూపర్ క్రిటికల్ పవర్ ప్లాంట్ నిర్మాణానికి నిర్ణయం తీసుకొని, బీహెచ్ఎల్ సంస్థకు బాధ్యతలు అప్పగించామని చెప్పారు. ఈ ప్రాజెక్టు నాలుగేళ్లలో పూర్తయితే సంస్థ ఆర్థిక బలోపేతానికి తోడ్పడుతుందన్నారు. పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ చెట్ల నాటకం, సంరక్షణ చేపడుతున్నామని, ఫ్లూ గ్యాస్ ఉద్గారాలను తగ్గించేందుకు ఎఫ్‌జీడీ ప్రాజెక్టు నిర్మాణ పనులు తుదిదశకు చేరుకున్నాయని తెలిపారు. ఈ విజయాలన్నీ ఉద్యోగుల సమిష్టి కృషి ఫలితమని పేర్కొంటూ, అందరికీ సింగరేణి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన బేతి నాగరాజు (ఈఈ ఈ ఎం, వాటర్ సిస్టం వాటర్ మేనేజ్‌మెంట్), ఎం.డి. మోబిన్ (అకౌంట్స్ ఆఫీసర్ ఫైనాన్స్), మారెళ్ళ సురేష్ రెడ్డి (సీనియర్ అసిస్టెంట్ %-% సివిల్), ఉప్పుగంటి రవితేజ (క్లర్క్ %-% ఏరియా స్టోర్)లను శాలువాలతో సత్కరించి సర్టిఫికెట్లు, బహుమతులు అందజేశారు. అనంతరం వెల్ బేబీ షోలో విజేతలైన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్టిపిపి జిఎం ఎం. నరసింహారావు, జిఎం (పీసీఎస్ ఓ ఎం) ఎం. మదన్మోహన్, సీఐఎస్ఎఫ్ కమాండెంట్ చాంచల్ సర్కార్, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి. పంతులా, ఏజీఎం (ఫైనాన్స్) మురళీధర్, పవర్‌మేక్ ప్లాంట్ హెడ్ అఖిల్ కపూర్, పీఈఎస్ హెడ్ శర్మ, డీజీఎం (సివిల్) అజజుల్లా ఖాన్, 800 మెగావాట్ల కో-ఆర్డినేటర్ వేణుగోపాల్, డీజీఎం (సి ఐ) శివప్రసాద్, డీజీఎం (పర్సనల్) డి. కిరణ్ బాబు తదితర అధికారులు, ఉద్యోగులు, మహిళలు, సీఐఎస్ఎఫ్ మరియు పవర్‌మేక్ సిబ్బంది పాల్గొన్నారు.



# విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ మూకల దిష్టిబొమ్మ దగ్ధం

**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల నగరంలోని ఐబీ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బంగ్లాదేశ్ లో జరుగుతున్న హింసకాండను నిరసిస్తూ మంగళవారం బంగ్లాదేశి మూకల దిష్టిబొమ్మను దగ్ధం చేశారు . బంగ్లాదేశ్ లోని దీపు చంద్ర దాస్ అమానవీయ హత్యకు నిరసనగా ఈ కార్యక్రమం జరిగిందని విశ్వహిందూ పరిషత్ నాయకులు తెలిపారు . ప్రపంచ వ్యాప్తంగా హిందువులందరు తమ ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందని జిల్లా కార్యదర్శి వేముల రమేష్ అన్నారు. హిందువులందరూ ఏకతాటిపై నిలిచి బంగ్లాదేశ్లో జరుగుతున్న ఘటనలను నిరసిస్తూ కార్యక్రమాలు స్వచ్ఛందంగా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ జిల్లా కార్యవాహ కృష్ణ భాస్కర్, విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు రేవల్లి రాజలింగు, ఉపాధ్యక్షురాలు కనకధార ,నగర కార్యదర్శి రాజేశం, నగర ఉపాధ్యక్షులు సంపత్ సందేశ్, భాజపా నాయకులు పట్టి కృష్ణ, శ్రీశైలం, కర్ణ కంటి రవీందర్ ,న్యాయవాది నటేశ్వర్ , తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల

## భవనాలను పూర్తి చేయాలని (పి డి ఎస్ యు) డిమాండ్




**జైపూర్, డిసెంబర్ 23:(ప్రజా జ్యోతి):** జైపూర్ మండలం గంగిపల్లి గ్రామంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ డిమాండ్ చేశారు. ఈ పాఠశాలలో ప్రస్తుతం 24 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల నూతన భవన నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే 2024 మార్చి నెలలో శంకుస్థాపన చేసినప్పటికీ, నిధులు మంజూరు కాకపోవడంతో నిర్మాణం ఇప్పటికీ అసంపూర్తిగానే ఉందని ఆయన తెలిపారు. సరిపడా తరగతి గదులు లేకపోవడంతో ఒకే గదిలో మూడు తరగతుల విద్యార్థులు చదవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అంతేకాకుండా ఒకే తరగతి గదిలో వంటగది ఏర్పాటు చేయడంతో విద్యార్థులకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భద్రత, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని సంబంధిత అధికారులు, స్థానిక ఎమ్మెల్యే తక్షణమే స్పందించి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం తరఫున ఆయన డిమాండ్ చేశారు.



## 80 మంది కార్మికుల హెచ్ఆర్ఏ సమస్య పరిష్కరిస్తాం.

**హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్.**

**మందమర్రి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** సింగరేణి దినోత్సవం సందర్భంగా మంగళవారం మందమర్రి ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో హెచ్ఎంఎస్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్‌ను మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎంఎస్ మందమర్రి ఏరియా నూతన వైస్ ప్రెసిడెంట్ బెడ్డల విజయ్‌కుమార్‌ను కూడా అధికారులకు పరిచయం చేశారు. అనంతరం కేకే ఓసీపీ లో పనిచేస్తున్న 80 మంది కార్మికులకు హౌస్ రెంట్ అలవెన్స్ (హెచ్ఆర్ఏ) అందడం లేదని బాధితులు రియాజ్ అహ్మద్‌కు విన్నవించారు. ఈ సమస్యను మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లి హెచ్ఎంఎస్ ద్వారా న్యాయమైన పరిష్కారం చేస్తామని రియాజ్ అహ్మద్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మందమర్రి హరిహర దేవస్థానంలో మహా మండల పూజా మహోత్సవం పోస్టర్ ఆవిష్కరణ.



**మందమర్రి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** మందమర్రి పట్టణంలోని హరిహర దేవస్థానంలో నిర్వహించనున్న మహా మండల పూజా మహోత్సవానికి సంబంధించిన పోస్టర్‌ను అయ్యప్ప స్వాములు ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ గురుస్వామి మాట్లాడుతూ, డిసెంబర్ 26 సాయంత్రం అయ్యప్ప స్వామి ఆలయం నుంచి పట్టణ ప్రధాన వీధుల గుండా స్వామివారి నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 27 ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలు ప్రారంభమై, స్వామివారికి విశేష అభిషేకం, అమ్మవారి చీరల వేలం, భిక్షా కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారు. సాయంత్రం కేరళకు చెందిన సంజీవ్ నమ్రుద్రి ఆధ్వర్యంలో మహా మండల పూజ, అగ్నిగుండాల కార్యక్రమం జరుగుతుందని వివరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హరిహర దేవస్థాన కమిటీ సభ్యులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఉత్కంఠ ఫైనల్‌లో విజయ్ ఎలెవన్ విజయం.

**మందమర్రి, డిసెంబర్ 23(ప్రజాజ్యోతి):** మందమర్రి సింగరేణి హైస్కూల్ మైదానం వేదికగా నిర్వహించిన మందమర్రి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌లో విజయ్ ఎలెవన్ జట్టు సజ్జు ఎలెవన్‌ను ఓడించి విజేతగా నిలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సజ్జు ఎలెవన్ జట్టు 12 ఓవర్లలో 88 పరుగులు చేయగా, విజయ్ ఎలెవన్ జట్టు 10.3 ఓవర్లలో లక్ష్యాన్ని చేధించింది. ఈదునూరి గణేష్ 31 పరుగులతో జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ సందర్భంగా నిర్వాహకుడు గడల రమేష్ మాట్లాడుతూ యువత క్రీడల వైపు మొగ్గు చూపి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడా ప్రతిభ వెలికితీయడమే లక్ష్యమని తెలిపారు.

## మట్టిలో మొదలైన జీవన పాఠం రైతు విలువలను అనుభవంగా మార్చిన "ఎథిక్ అకాడమీ స్కూల్" లో రైతుల దినోత్సవం

**మంచిర్యాల, 23,డిసెంబర్, (ప్రజాజ్యోతి):** మంచిర్యాల పట్టణంలోని జన్మభూమి నగర్‌లో ఉన్న ఎథిక్ అకాడమీ స్కూల్‌లో రైతుల దినోత్సవాన్ని అత్యంత సృజనాత్మకంగా, అర్థవంతంగా మంగళవారం నిర్వహించారు. ఈ వేడుక ఒక సంప్రదాయ కార్యక్రమంగా కాకుండా, విద్యార్థుల మనసులను తాకే జీవన పాఠంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం తరగతి గది నుంచి బయటకు వచ్చి ఒక చిన్న రైతు పొలంగా మారింది. విద్యార్థులు స్వయంగా మట్టిలోకి దిగి రేపరి నాటి, చేతులతో మట్టిని తవ్వుతూ వ్యవసాయం అంటే ఏమిటో అనుభవంగా తెలుసుకున్నారు. మట్టితో నిండిన చిన్న చేతులు, ఉత్సాహంతో మెరిసిన కళ్లలో రైతుల శ్రమ పట్ల గౌరవం స్పష్టంగా కనిపించింది. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు రైతుల ప్రాముఖ్యతపై భావగర్భితంగా మాట్లాడారు. రైతులు సమాజానికి వెన్నెముకలని, మన జీవితం మొత్తం వారి కష్టంపై ఆధారపడి ఉందని పిల్లలు తమ మాటల్లో స్పష్టంగా వివరించారు. విద్యార్థులు చేసిన నినాదాలు వేడుకకు మరింత ప్రాణం పోశాయి. "జై జవాన్%ొ% జై కిసాన్", "రైతు ఉన్నాడంటే దేశం ఉంది","అన్నం పెట్టే రైతుకు జై" అనే నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ చరణ్ రెడ్డి మాట్లాడుతూ, రైతును గౌరవించడం అంటే మన జీవితాన్నే గౌరవించడం అని, పిల్లలు ఈ రోజు మట్టిని తాకి వ్యవసాయాన్ని అనుభవంగా నేర్చుకున్నప్పుడు, రేపటి బాధ్యతగల పౌరులు అవుతారన్నారు . విద్య అనేది పుస్తకాలకే పరిమితం కాకుండా జీవన విలువలను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్



లక్ష్మీ రెడ్డి , ఉపాధ్యాయులు, సిబ్బంది అందరూ చురుకుగా పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. విద్యతో పాటు శ్రమ విలువ, ప్రకృతి పట్ల గౌరవం, రైతుల పట్ల కృతజ్ఞత భావాన్ని పిల్లల్లో పెంపొందించడమే ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యమని వారు తెలిపారు. మంచిర్యాల పట్టణంలోని ఎథిక్ అకాడమీ స్కూల్‌లో నిర్వహించిన ఈ రైతుల దినోత్సవ వేడుక విద్యను జీవితంతో అనుసంధానించిన ఒక ఆదర్శ కార్యక్రమంగా నిలిచింది. ఈ రోజు మట్టిలో నాటిన రేపరి, రేపటి తరానికి రైతుపై గౌరవాన్ని నాటిన ప్రతీకగా నిలిచింది.

## జిల్లా ఎస్పీ నితిక పంత్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అజ్మీరా శ్యామ్ నాయక్

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్‌లో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ నితిక పంత్‌ను ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్పీకి పూల మొక్కను అందజేసి అభినందనలు తెలిపారు. ఈ భేటీలో జిల్లా శాంతి భద్రతలు, ప్రజల భద్రత, గ్రామీణ ప్రాంతాల్లో పోలీస్ సేవల విస్తరణ, యువతలో అవగాహన కార్యక్రమాల నిర్వహణ వంటి అంశాలపై చర్చ జరిగినట్లు తెలిపారు. ప్రజలకు పోలీస్ శాఖ మరింత చేరువయ్యేలా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని శ్యామ్ నాయక్ పేర్కొన్నారు. జిల్లాలో శాంతియుత వాతావరణం కొనసాగేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలను ఎస్పీ నితిక పంత్ ఈ సందర్భంగా వివరించారు. చట్టం, శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజాప్రతినిధుల సహకారం కీలకమని ఆమె అన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చినా వెంటనే పోలీస్



శాఖను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు దుర్గం సోమయ్య, ఎండీ నిజాం, రాపర్తి మురళి, రాథోడ్ బలిరాం, జాదవ్ రమేష్, చవాన్ రామ్‌కిషన్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వైరాగడే మారుతి, పటేల్ డోకే సుభాష్, వెంకట్ రెడ్డి, విజయ్ ఉప్రే, రమేష్ శంకర్, నాగోషే వెంకటేష్, అజ్మీరా తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చోర్పల్లి నూతన పాలకవర్గానికి శాలువాలతో సన్మానం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి:** ఆసిఫాబాద్ మండలంలోని చోర్పల్లి గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ కమ్మరి పెంటయ్య, ఉప సర్పంచ్ చిట్ల నారాయణలను కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ సీనియర్ నాయకులు, మాజీ డీసీసీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వప్రసాద్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉప సర్పంచ్‌లతో పాటు పాలక మండలి సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన, సంక్షేమ పథకాలను గ్రామస్థులకు సమర్థంగా వివరించాలని సూచించారు.



అలాగే సర్పంచ్, ఉప సర్పంచ్‌లు పాలక మండలి సభ్యులతో సమన్వయంతో గ్రామ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఆసిఫాబాద్ మండల అధ్యక్షుడు మసాడే చరణ్, గుండి గ్రామ మాజీ సర్పంచ్ సేండే దత్తు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు నగరారి రోమాజీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజుర్కర్ రాజేష్, మిట్ట మల్లేష్, తిరుపతి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## చింతకుంట గ్రామపంచాయతీ అభివృద్ధే ముఖ్య లక్ష్యంగా ప్రమాణస్వీకారం చేశానన్న అజ్మీర చత్రునాయక్

**డిసెంబర్ 23, సిర్పూర్ (టి) నియోజకవర్గ స్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలోని చింతకుంట గ్రామపంచాయితీలో ప్రజల చేత ఎన్నుకోబడిన నూతన పాలక వర్గం సర్పంచ్ అజ్మేర చత్రు నాయక్ గ్రామ అభివృద్దే లక్ష్యంగా అన్ని సమస్యలను పరిష్కరించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలను అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అర్హులైన వారికి అందేటట్లు కృషి చేస్తానని నూతనంగా ఎన్నుకో బడిన పాలకవర్గులైన ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లతో కలిసి అధికారికంగా అధికారుల సమక్షం లో తమ బాధ్యతలను గుర్తు చేసుకొని గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రగతి ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని ప్రజల సంక్షేమం పారదర్శక పాలనకు పూనంప్రారంభం చేస్తామని తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తానని దేవుని సాక్షిగా ప్రమాణం చేశానని సర్పంచ్ చత్రు నాయక్ అన్నారు. చింతకుంట గ్రామపంచాయతీ నూతన సర్పంచ్ గా బాధ్యతలు స్వీకరించానని అన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ.. చింతకుంట గ్రామ ప్రజలకు ఎల్లవేళలా



అందుబాటులో సేవలు అందిస్తానని అన్నారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా గ్రామ ప్రజలతో మమేకమై ప్రజల సూచనలు సలహాలు తీసుకొని గ్రామ అభివృద్ధి లో ముందు ఉంటానని అన్నారు. గ్రామ ప్రజల అభివృద్ధి తో పాటు ప్రజల అన్ని సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించి అర్హులైన గ్రామ ప్రజలకు ప్రభుత్వ పథకాలు అందేటట్లు కృషి చేస్తానని అన్నారు.సర్పంచ్ శత్రు నాయక్ తో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు అధికారికంగా ప్రభుత్వ అధికారుల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేశామని సర్పంచ్ శత్రు నాయక్ అన్నారు

# కేజీబీవీ హాస్టళ్లలో ఎస్ఓల ఇష్టారాజ్యం

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** ఆసిఫాబాద్ జిల్లాలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయ (కేజీబీవీ) హాస్టళ్లపై సరైన పర్యవేక్షణ లేకపోవడంతో ప్రత్యేక అధికారులు (ఎస్ఓలు) ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ నాయకులు ఆరోపించారు. సమయపాలన పాటించకపోవడం, మెనూ ప్రకారం భోజనం అందించకపోవడం, ఎస్ఓలు చెప్పిందే మెనూ అంటూ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొందని తెలిపారు. అధికారులు తనిఖీలకు వచ్చిన సమయంలో విద్యార్థులు నిజాలు చెబితే వారిపై ఒత్తిడి తెస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల ఆసిఫాబాద్ కేజీబీవీలో సరైన భోజనం అందించకపోవడంతో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై వాంతులు చేసుకున్నారని, కొందరికి జ్వరం డెంగ్యూ స్థాయికి చేరి ఒకరిద్దరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఈ ఘటనను సంబంధిత అధికారులు గుట్టుచప్పుడు కాకుండా కప్పిపుచ్చే ప్రయత్నం చేశారన్నారు. అదే విధంగా వారం రోజులకే వాంకిడి కేజీబీవీలో ఎస్ఓ విద్యార్థులపై విచక్షణరహితంగా దూషణలకు పాల్పడడంతో పాటు వారి తల్లిదండ్రులపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేసినట్టు ఆరోపించారు. ఈ ప్రవర్తనను తట్టుకోలేక విద్యార్థులు వాంకిడి మండల



తహసిల్దార్ కార్యాలయం ఎదుట 'ఈ ఎస్ఓ మాకొద్దు' అంటూ ధర్నా నిర్వహించినప్పటికీ జిల్లా విద్యాశాఖ అధికారి, ప్రత్యేక అధికారులు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ఈ నేపథ్యంలో వాంకిడి కేజీబీవీ ఎస్ఓపై కఠిన చర్యలు తీసుకోవాలని, జిల్లాలోని కేజీబీవీ హాస్టళ్లలో పనిచేస్తున్న ఎస్ఓలను వెంటనే బదిలీ చేయాలని డివైఎఫ్ఐ, కెవిపిఎస్ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు మంగళవారం డీఆర్వో లోకేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఓల బదిలీ ద్వారా మాత్రమే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తీక్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గ నిఖిల్, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దినకర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పాలన అధికారి, కాంగ్రెస్ నేతల సమక్షంలో కేక్ కట్‌తో ప్రారంభమైన క్రిస్మస్ వేడుక

**ఆసిఫాబాద్, డిసెంబర్ 23 (ప్రజా జ్యోతి) :** ఆసిఫాబాద్‌లోని ఎస్.ఎన్. గార్డెన్‌లో మంగళవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా పాలన అధికారి వెంకటేష్ ధోత్రే, ఆసిఫాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ ఆత్రం సుగుణక్క, మరియు ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అజ్మీరా శ్యామ్ నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరి సాన్నిధ్యంతో వేడుక మరింత ఆకర్షణీయంగా సాగింది. శ్యామ్ నాయక్ గారు సుగుణక్క గారికి మరియు జిల్లా పాలన అధికారి వెంకటేష్ ధోత్రే గారికి కేక్ తినిపించి క్రిస్మస్ సందడి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముఖ్య ప్రతినిధులు పాల్గొని హర్షాన్ని పంచుకున్నారు. క్రిస్మస్ ఉత్సవాల సందర్భంలో అజ్మీరా శ్యామ్ నాయక్ గారు సద్గుణ, సౌహార్దత, సామాజిక ఐక్యతను ప్రోత్సహిస్తూ,



మహిళా ప్రతినిధులతో స్నేహపూర్వకంగా కలసి కార్యక్రమాన్ని మరింత హర్షభరితంగా తీర్చిదిద్దారు. వేదిక ఉత్సాహభరితంగా ఉండటంతో స్థానిక ప్రజలు కూడా ఉత్సవాలను ఆనందంగా జరుపుకున్నారు.



## సీహెచ్సీ ఉద్యోగులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 23 ప్రజా జ్యోతి :** వాంకిడి మండలంలోని సీహెచ్సీ ఆసుపత్రిలో పనిచేస్తున్న శానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డులు తదితర ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఏవో కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవి మాట్లాడుతూ, ఉద్యోగులు గత ఐదు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలని, ఇకపై ప్రతి నెల సమయానికి బ్యాంక్ ద్వారా వేతనాలు జమ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాంజీ, దినకర్, చంద్రశేఖర్, రాధిక, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వేంపల్లి గ్రామ సర్పంచ్ గా పదవి బాధ్యతలు స్వీకరించిన లెండుగురే సత్తయ్యను

**అట్టిశుభ సందర్భంలో శాలు వాతో ఘనంగా సన్మానించి, సత్కరించిన హెడ్మాస్టర్ కటకం మధుకర్, సెక్రటరీ ప్రవీణ్**

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీపీ ఈర్త సత్యనారాయణ గ్రామస్తులు**

**డిసెంబర్ 23, సిర్పూర్(టి) నియోజకవర్గస్థాయి ప్రజా జ్యోతి ప్రతినిధి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని వేంపల్లి గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని తమ బాధ్య తలను గుర్తుచేసుకొని గ్రామ అభివృద్ధి మౌలిక సదుపాయాల ప్రగతి ప్రజాసేవకు కట్టుబడి ఉంటానని ప్రజల సంక్షేమం పారదర్శక పాలనకు పుణం ప్రారంభం చేస్తామని తమ కర్తవ్యాన్ని నిరంకుశంగా నిర్వ హిస్తానని సర్పంచ్ లెండుగురే సత్తయ్యతో పాటు ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు అధికారికంగా అధికారుల సమక్షంలో దేవుని సాక్షిగా ప్రమాణం చేశామని తెలి పారు.అనంతరం వేంపల్లి గ్రామ నూతన పాలకవర్గంతో కలిసి సర్పంచ్ గా బాధ్యతలు స్వీక రించానని లెండుగురే సత్తయ్య తెలిపారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం గ్రామ హెడ్మాస్టర్ కటకం మధుకర్, సెక్రెటరీ ప్రవీణ్, మాజీ ఎంపీపీ,ఈర్ధ సత్యనారాయణ,గ్రామస్తులు స్వీట్లు తిని పించి శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించారని అన్నారు. ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లు గ్రామస్తులు పాల్గొన్నారు.

